

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 294 గురువారం, నవంబర్ 12 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

వైద్యం పేరుతో దోపిడీ - ప్రజల జేబులు కొల్లగొడుతున్న స్కానింగ్ కేంద్రాలు



రాష్ట్ర వ్యాప్తంగా నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలలో ప్రతిబింబ పరీక్షా కేంద్రాలు, వివిధ ఆరోగ్య పరీక్షలు చేసే ప్రయోగశాలలు బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నాయి. అమాయక ప్రజలను నిలువునా ముంచుతూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాయి. వీరి అవినీతికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది.

పరీక్ష అంటేనే భయం – తెలంగాణలో ప్రజల రక్తం పీలుస్తున్న కేంద్రాలు

వివిధ కాలాలలో ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు, తీవ్ర అస్వస్థతకు గురై పేరున్న వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ప్రతి వైద్యుడూ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలమైన సొంత ప్రయోగశాలలకు పంపుతున్నాడు. ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా సొమ్ము వసూలు చేస్తున్నారు. పరీక్ష అంటేనే సామాన్య ప్రజలు భయపడి వణికిపోతున్నారు.

ప్రాణం కాపాడాల్సిన వైద్యం ప్రాణం తీస్తున్న వ్యాపారంగా మారింది

కొందరు వైద్యులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. పరీక్షా కేంద్రాల నిర్వాహకులు వైద్యులకు తమ ఆదాయంలో వాటా ఇస్తున్నారు. వ్యాధి లక్షణాలు లేకున్నా ఐదు వందల నుండి రెండు వేల రూపాయల వరకు మందులు రాస్తున్నారు. దీనివల్ల మందుల దుకాణాలకు కూడా ఆదాయం చేకూరుతోంది.కొన్ని ప్రయోగశాలల్లో పరీక్షలు చేయిస్తే రక్త ఫలకికలు తక్కువగా ఉన్నట్లు, పెద్ద ఆసుపత్రుల్లో చేయిస్తే ఎక్కువగా ఉన్నట్లు నివేదికలు వస్తున్నాయి. వ్యాధి నిర్ధారణ నిపుణులు, ప్రయోగశాల సిబ్బంది ప్రామాణికంగా నిర్ధారించకుండానే నివేదికలు ఇస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అవసరం లేకున్నా వైద్యులు ప్రతిబింబ పరీక్ష తప్పనిసరని చెప్పి బలవంతంగా చేయిస్తున్నారు.

అధికారుల అండతో సాగుతున్న పరీక్షా కేంద్రాల బహిరంగ దోపిడీ

ఇంతకాలం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పరీక్షా కేంద్రాల నిర్వాహకులతో చర్చలు జరిపి ధరలు తగ్గించాలని ఆదేశాలు ఇచ్చినా ఆ ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. నియమ నిబంధనలను సైతం పెడచెవిన పెడుతూ పరీక్షా కేంద్రాలు, ప్రయోగశాలలను నిర్వహిస్తున్నారు.ప్రముఖ పరీక్షా కేంద్రాలు, ప్రయోగశాలల్లో అడ్డగోలుగా సొమ్ము తీసుకుంటున్నారు. కనీసం చెల్లింపు పత్రం కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీ సొమ్ము వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి రోగుల్లో భయం కలిగిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో పడి ఎవరికేమైతే మాకేంటి, మా జేబులు నిండితే చాలు అన్నట్లు వ్యవహరిస్తోందని ప్రజలు అభివర్ణిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతోంది.

జ్వరం వస్తే చాలు జేబు ఖాళీ – పరీక్షా కేంద్రాల దోపిడీ పర్వం స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబుకు చిల్లు పడుతోంది. అన్ని జిల్లాల్లో, పట్టణ కేంద్రాల్లో జరుగుతున్న ఈ మోసంపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ఎంతో ఉంది.

రావుల రాజేశం కవి రచయిత వ్యాసకర్త జర్నలిస్టు హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖలో క్రమబద్ధీకరణ దందా?

- ఉద్యోగాలు రెగ్యులర్ చేస్తామంటూ 350 మంది నుంచి రూ.1.80 కోట్ల వసూళ్లు?
- మూడేళ్లుగా నెరవేరని హామీ.. తిరిగిరాని డబ్బులు..

పోలీసులను ఆశ్రయించిన బాధితులు

- డీజీపీ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు



ములుగు/హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం

గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఉద్యోగాలను క్రమబద్ధీకరించిస్తామంటూ యూనియన్ నాయకులు నమ్మించి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 350 మంది ఉద్యోగుల నుంచి రూ.1.80 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు తీసుకోవడంతోపాటు, కోర్టులో కేసు వేస్తున్నామంటూ అదనంగా రూ.5 వేల చొప్పున వసూలు చేశారని చెబుతున్నారు. అయితే మూడేళ్లు గడుస్తున్నా ఉద్యోగాలు రెగ్యులర్ కాలేదు. చెల్లించిన సొమ్ము కూడా తిరిగి రాకపోవడంతో బాధితులు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

క్రమబద్ధీకరణ హామీతో వసూళ్లు

బాధితులు అందించిన వివరాల ప్రకారం.. గిరిజన సంక్షేమ గురుకులాల్లో 2002 నుంచి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న భోజనేతర సిబ్బంది ఉద్యోగాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందంటూ టీజీ టీఆర్ఈఐఎన్‌టీఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణసాగర్ నమ్మబలికారని ఆరోపిస్తున్నారు. 2023లో హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసి కేటగిరీల వారీగా ఒక్కొక్కరి నుంచి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారని పేర్కొంటున్నారు. అనంతరం కోర్టులో కేసు వేశామని చెబుతూ మరో రూ.5 వేల చొప్పున తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి సంఘం ప్రతినిధుల ద్వారా ఈ వసూళ్లు జరిగినట్లు బాధితులు వెల్లడిస్తున్నారు.

అప్పులు చేసి.. ఆభరణాలు తాకట్టు పెట్టి!

ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయన్న ఆశతో కొందరు అప్పులు చేయగా, మరికొందరు పుస్తెల తాళ్లు తాకట్టు పెట్టి, ఇంకొందరు భూములు అమ్మి డబ్బులు చెల్లించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం పరిధిలోని మూడు గురుకులాలకు చెందిన సుమారు 15 మంది ఉద్యోగులు కూడా బాధితులుగా ఉన్నట్లు చెబుతున్నారు. పలుమార్లు డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినా స్పందన లేదని, గడువులు పెడుతూ కాలయాపన చేస్తున్నారని వాపోతున్నారు.

డబ్బులు అడిగితే బెదిరింపులు?

తాము చెల్లించిన సొమ్మును తిరిగి ఇవ్వాలని కోరినప్పుడు పార్ట్‌టైం ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించారని బాధితుడు వట్టం జగ్గ ఆరోపించారు. పోలీసులను పిలిపించి తమను బయటకు పంపించారని తెలిపారు. ఉద్యోగం పోతుందనే భయంతో ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నామని, చివరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు.. డీజీపీకి వినతి

ఈ వ్యవహారంపై బాధితులు ఐదు నెలల క్రితమే ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర డీజీపీతోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రాలు సమర్పించారు. 2026 మే 28న ఎమ్మెల్సీకి అందజేసిన వినతిపత్రంలో వసూళ్ల వివరాలు, సంఘం నాయకుల పాత్రను వివరించారు. తాజాగా మరోసారి ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐని కలిసి న్యాయం చేయాలని కోరినట్లు బాధితుడు వట్టం జగ్గ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రఘును పిలిపించి చర్చించినట్లు వెల్లడించారు.

విచారణ జరిపి డబ్బులు ఇప్పించాలి

ఉద్యోగాలను క్రమబద్ధీకరించే అధికారం ప్రభుత్వానికి, సంబంధిత శాఖకు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఆ పేరుతో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. సుమారు 350 మంది నుంచి వసూలు చేసినట్లు చెబుతున్న రూ.1.80 కోట్లు ఎక్కడికి వెళ్లాయి? ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉంది? బాధితులకు డబ్బులు తిరిగి చెల్లించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ పేరుతో జరిగినట్లు చెబుతున్న వసూళ్లపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

హాజరు లేకున్నా జేబులోకి వేతనం

బోయినపల్లి విద్యా సముదాయంలో దోపిడీ పర్వం



(కరీంనగర్ /సిరిసిల్ల జోర్దార్ ప్రతినిధి)

బోయినపల్లి మండలంలోని ఒక విద్యా సముదాయంలో భారీ స్థాయిలో వేతనాల కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విధులకు హాజరు కాని ఉద్యోగి పేరుతో నెలనెలా వేతన చెల్లింపులు కొనసాగుతున్నాయని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకునే వారు లేరనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పాఠశాలకు రాని ఉద్యోగికి ఏడాదిగా వేతనం – ప్రజాధనంతో విందులా?

ఆ సముదాయంలో పనిచేస్తున్న కనిష్ఠ సహాయకుడు గత ఏడాది జూన్ నెలలో ప్రమాదానికి గురై కాలు విరిగింది. కేవలం పన్నెండు రోజులు మాత్రమే అనారోగ్య సెలవులో ఉండి ఆసుపత్రి నుండి విడుదల అయ్యారు. అప్పటి నుండి నెలల తరబడి పాఠశాల విధులకు హాజరు కాలేదు.

అయినా ఆయన పేరుతో వేతన చెల్లింపు పత్రాలు రూపొందించి చెల్లింపులు జరిగినట్లు సమాచారం. పాఠశాలలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులతో సంతకాలు చేయించి వేతన పత్రాలు నిర్వహించారని, ఆ మొత్తాల్లో కొంత భాగం ఉపాధ్యాయుల విందులకు వినియోగించబడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం గత ఏడాది జూన్ నెల నుంచి కొనసాగుతోందని తెలిసింది.

సంతకాలతో సాగుతున్న వేతనాల దందా – నిద్రపోతున్న విద్యాశాఖ

ఆసుపత్రి నుండి విడుదల అయిన తరువాత పాఠశాలకు నెలల తరబడి హాజరు కాకపోయినా ఇతరులతో సంతకాలు చేయించి వేతనాలు చేశారు. మరి ముఖ గుర్తింపు హాజరు విధానంలో సదరు ఉద్యోగిని ఎందుకు నమోదు చేయలేదు. చేసినా చూసి చూడనట్లు వదిలేశారా అనే సందేహం వ్యక్తమవుతోంది.

ప్రజలు కష్టపడి పన్నులు చెల్లిస్తే అనర్హులకు వేతనాలు చెల్లించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వేతనాల రూపంలో సుమారు ఏడు లక్షల రూపాయలకు పైగా ప్రజాధనం వృథా చేశారని ప్రజలు అంటున్నారు. జిల్లాలో ఎన్నో సంఘటనలు జరిగినా విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు ఎందుకు ఉంటున్నారని ప్రజలు అనుమానిస్తున్నారు.

విధులకు దూరం – వేతనానికి దగ్గర – బోయినపల్లిలో బయటపడిన కుంభకోణం

అదే పాఠశాలలో ఒక ఉద్యోగి సెలవులతో కలిపి పదమూడు రోజులు సెలవులో వెళ్లారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పది రోజులు దాటితే ప్రత్యేక సాధారణ సెలవుగా నమోదు చేయాలి. కానీ ఇతర ఉపాధ్యాయులు ప్రశ్నించినా సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆ ఉద్యోగిని వెనకేసుకు వచ్చి మా ఇంటి దగ్గర నివేదిక చేశారని చెప్పి సాధారణ సెలవులుగా మార్చి వేతన పత్రాలు చేశారని మండల ఉపాధ్యాయులు గుసగుసలు వినిపిస్తున్నాయి.

కనిష్ఠ సహాయకుడు విధులకు హాజరుకానప్పుడు ఆ పనిని పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడికి అప్పగించారు. పని అంతా చేసిన తరువాత వేసవిలో వచ్చే సంపాదిత సెలవులు ఆ ఉపాధ్యాయుడికి ఇవ్వకుండా ఇతరులు ప్రశ్నిస్తున్నారని పాఠశాలలో పెద్ద ఉపాధ్యాయుడికే ఇస్తానని పని చేసిన ఉపాధ్యాయుడికి మొండిచేయి చూపారు. ఏ పనీ చేయని పెద్ద ఉపాధ్యాయుడికి సంపాదిత సెలవులు ఎందుకు రాసినట్లు అనే సందేహం కలుగుతోంది.

సాంకేతిక విద్యకు తాళం – వేతనాలకు తలుపులు – బోయినపల్లిలో అక్రమాల పుట్ట

మరోవైపు సంబంధిత సముదాయ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన తెరలు ఏడాదికి పైగా పనిచేయకపోయినా మరమ్మతులు చేపట్టలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు అందాల్సిన తెర ద్వారా విద్య దూరమైందని వారు వాపోతున్నారు.వేతన చెల్లింపుల వ్యవహారం, తెర విద్యా సదుపాయాల నిర్లక్ష్యంపై ఉన్న ఆరోపణలను సంబంధిత అధికారులు సమగ్రంగా విచారించి వాస్తవాలను వెలికితీయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే సదరు సముదాయ ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖలో ఒక ఉన్నత అధికారిగా కూడా కొనసాగుతున్నారని తెలిపారు. తప్పు చేయలేదు నిబంధన ప్రకారం వ్యవహరించాను పీజీహెచ్ఎం శ్రీనివాస్. జూనియర్ అసిస్టెంట్ శాలరీ విషయంలో ఎలాంటి తప్పిదం చేయలేదని నిబంధన ప్రకారమే వ్యవహరించాలని బోయినపల్లి మండలం విలాసాగర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వివరణ ఇచ్చారు పాఠశాలలో డిజిటల్ బోర్డులు పనిచేయకపోయినా వాటిని రిపేరు చేస్తున్నట్లు తెలిపారు తాను ఎలాంటి తప్పదము చేయలేదని నిబంధన ప్రకారము వివరించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు వివరణ ఇచ్చారు

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోర్టులో హాజరుపరచండి.. డీజీపీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 11: హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు షాక్ ఇచ్చింది. కోర్టు ధిక్కారణ నేరం కింద రంగనాథ్, శంషాబాద్ తహసీల్దార్‌ను హైకోర్టు ముందు హాజరు పరచవలసిందిగా డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.కోర్టు ధిక్కరణ నేరం కింద.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను వచ్చే మంగళవారం కోర్టులో హాజరు పరచాలని డీజీపీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆయనతో పాటు శంషాబాద్ తహసీల్దార్‌ను కూడా కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించింది. కోర్టు సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాకపోవడాన్ని కోర్టు ధిక్కరణ నేరంగా పరిగణిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాల్సిందిగా కోరుతూ.. రంగనాథ్, తహసీల్దార్లు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.



2లో

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

భాగ్యలక్ష్మీ!సిపిఎస్ రద్దు చేయ..రా!

- సి పి ఎస్ రద్దు కోసం
- భాగ్య లక్ష్మీ ఆలయం లో ప్రత్యేక పూజలు
- ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్
- జాతీయ ప్రాధాన కార్యదర్శి
- మాచన రఘునందన్



భాగస్వామ్య పింఛను పథకం(సి పి ఎస్) రద్దు కావాలన్న తమ అభిమతం నెరవేరాలని కోరుతూ.. భాగ్యలక్ష్మీ అమ్మ వారిని వేడుకున్నట్టు ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ చెప్పారు. బుధవారం నాడు ఆయన సి పి ఎస్ రద్దు కోసం చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాటాడుతూ.. కోటి మంది కి పైగా ఉద్యోగులు సి పి ఎస్ రద్దు చేయండి మహాప్రభో..అని పాలకులను ప్రార్థిస్తున్నా..ఫలితం లేదన్నారు.అందుకే తమ మనోభీష్ట సిద్ధి కోసం భాగ్య లక్ష్మీ అమ్మ వారిని వేడుకున్నట్టు రఘునందన్ చెప్పారు.దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు, పాత పింఛను పథకం పునరుద్దరణ కోసం పైవాన్ని అర్థిస్తున్నామని రఘునందన్ వివరించారు.సి పి ఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం పాలకులకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ..పూజ చేసినట్టు మాచన రఘునందన్ వివరించారు.

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



- ఇల్లందకుంటలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఇల్లందకుంట,జోర్దార్ ప్రతినిధి:జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'విద్య యొక్క ప్రాముఖ్యత' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, మండల విద్యాధికారి కె. రాములు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు తస్లీమ్ నజ్నీమ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యే నిజమైన బలమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. 2011 నుంచి ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, పేదలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు.

పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటకు చెందిన ఎం. రచన, కేజీబీవీ విద్యార్థిని పి.నాగలక్ష్మి మొదటి ఇద్దరు విజేతలుగా నిలిచి శంకర్ నారాయణ డిక్షనరీలు, షీల్డులు అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులుగా బి. రక్షిత, ఎం. అక్షయ్, ఎం. సహస్ర, కె. రితిక్, డి. కావ్య శ్రీ, బి. నితిన్, డి. రితికలకు డిక్షనరీలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. అనసూయ, ప్రేమ్‌రాజు, కె. జయప్రకాష్, సీహెచ్. వేణు, కె. సత్యం, జె. రాధికారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు నిత్యం యోగా ధ్యానం అలవర్చుకోవాలి



- యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం
- బండ శ్రీనివాస్

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా హుజురాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు యోగా, ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బండ శ్రీనివాస్, పుల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. నేటి యువతే రేపటి భారత పౌరులని, విద్యార్థులు ప్రతిరోజూ యోగా, ధ్యానం సాధన చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.యోగ గురువులు అనిల్ కుమార్, తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ యోగాకు వయస్సుతో సంబంధం లేదని, అన్ని వయస్సుల వారు యోగా సాధన చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువత యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఎలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగార్జున డెయిరీ అధినేత పుల్లూరు ప్రభాకర్ రావు, హైదరాబాద్ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ వర్దినేని రవీందర్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కాజీపేట శ్రీనివాస్, చెల్పూర్ గ్రామ సర్పంచ్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం

- విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం



ఎల్కతుర్తి,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందించారు.విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, చదువుపై ఆసక్తి, ఏకాగ్రత పెంపొందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని నాయకులు,అధికారులు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య,ఉప సర్పంచ్ జి.రాజు, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శైలజ,సింగిల్ విండో చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్,ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఆర్ఐ సదానందం, ప్రధానోపాధ్యాయుడు రవి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

- భట్టి విక్రమార్క
- కాజీపేటలో పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ నాణ్యమైన విద్యను అభ్యసించి ప్రపంచ స్థాయిలో రాణించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం,అభివృద్ధి సాధ్యమని,అందుకే ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించనున్నట్లు తెలిపారు. డిజిటల్ విద్య, ఆధునిక బోధనా పద్ధతులు, రవాణా,యూనిఫాంలు, పుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తా మన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రూ.200 కోట్ల చొప్పున 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేశామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పలు పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నగరంతో పాటు కాజీపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీల మద్దతు కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్ గౌడ్



- బీసీలకు రాజ్యాధికారమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని వెల్లడి

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:బీసీలకు రాజ్యాధికారం సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ అన్నారు.మంగళవారం హనుమకొండ నయీమ్‌నగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల్లో తనకు,తెలంగాణ రాజ్యాధికార పార్టీకి బీసీలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే ప్రాధాన్య తనిస్తూ,జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు తగిన రాజకీయ అవకాశాలు కల్పించడం లేదని విమర్శించారు.బీసీల హక్కులు,రాజ్యాధికార సాధన కోసం తమ పార్టీ కృషి చేస్తోం దని పేర్కొన్నారు.బీసీ బిడ్డగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆశీర్వదించి మద్దతు ఇవ్వాలని కోరారు.

అనంతరం వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయం మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం నిర్ణయం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తంగళ్లపల్లి రమేష్,ఛాతిళ్ల కమలాకర్, డాక్టర్ నాకరికంటి శ్రీనయ్య, నాగ శ్రీనివాస్, సమ్మయ్య, సుమన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:బ్రహ్మకుమారీల హుజురాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ సిటిజన్ల కోసం సంగం సెకండ్ ఇన్నింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారు 60 మంది వయోవృద్ధులు హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా ఆవోపా హుజురాబాద్ గౌరవాధ్యక్షుడు గౌరిశెట్టి రాజమౌళి, టీఎస్‌జీఆర్ఈఏ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి ఇలసాగరపు వీరస్వామి,తెలంగాణ డెమోక్రటిక్ సీనియర్ సిటిజన్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విష్ణుదాసు గోపాల్ రావు పాల్గొన్నారు.వరంగల్ సుబేదారి బ్రహ్మకుమారీల ఇన్‌చార్జి రాజయోగిని బీకే కల్పన ముఖ్య వక్తగా హుజురాబాద్ కేంద్రం ఇన్‌చార్జి బీకే శ్రీవాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లను గౌరవిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వయోవృద్ధులను శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, గుంటిక రాజయ్య, కోటోజు జ్యోతిరాణి, పలువురు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన టేకుమట్ల బీఆర్ఎస్ నాయకులు

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ టి గ్రామానికి చెందిన బందెల సదానందం, నారాయణల తండ్రి బందెల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా అనారోగ్యంతో మృతి చెందిన నిమ్మల తారమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఆమె కుమారుడు నిమ్మల కుమారస్వామికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఆది రఘు, బందెల నరేష్, కొండ్ర రమేష్, నిమ్మల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

- పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం.. ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం టేకుమట్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్మిళ్లపల్లి, వెంకట్రావుపల్లి (బి), పంగిడిపల్లి, టేకు మట్ల, రాఘవరెడ్డిపేట, గుమ్మడవెల్లి, వెల్లంపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాల రైతులకు ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. బోర్నపల్లిలో మహిళా సంఘాల భవనం, పెద్దంపల్లిలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాల భవనం, అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులకు, వెల్లం పల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు ఎలా ంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రా ల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారు లను ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, రైతులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యం

- ప్రేమ్‌లాల్
- ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు..
- నీటిని పొదుపుగా వాడుకోవాలని కవి ప్రేమ్‌లాల్ పిలుపు



(నిజామాబాద్ జోర్దార్ ప్రతినిధి)నీటి ప్రాధాన్యత, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రముఖ ఉపాధ్యాయుడు, కవి, రచయిత ప్రేమ్‌లాల్ 'పిలుపు' పేరుతో కవితా సంపుటిని రూపొందించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. జలం మన బలం అని, నీటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణపై చైతన్యం నింపడమే తన ధ్యేయమని ప్రేమ్‌లాల్ తెలిపారు. కవిత్వం కేవలం భావాలను వ్యక్తపరిచే సాధనమే కాకుండా సమాజాన్ని మేల్కొలిపే శక్తిగా నిలవాలని ఆకాంక్షించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని అన్నారు. ఈ కవితా సంపుటి రూపకల్పనలో సహకారం అందించిన ప్రముఖ కవి సిరిసిల్ల గఫూర్ శిక్షక్‌కు ప్రేమ్‌లాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మీడియా పాయింట్ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు



- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీనే అధికారికం
- హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం

హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:హసన్‌పర్తి మీడియా పాయింట్ పేరుతో కొంతమంది వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం మరో కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం ఆరోపించారు. బుధవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని మీడియా పాయింట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల క్రితం మండలానికి చెందిన 25 మంది విలేకరులతో ప్రత్యక్ష ఓటింగ్ నిర్వహించి ప్రజాస్వామ్యబద్ధంగా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేసిన ఎలుకరాజు సదానందం, ప్రత్యర్థి దండుగూడుం రాజకుమార్ పై ఒక్క ఓటు మెజారిటీతో విజయం సాధించగా,ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన గరిగె శ్రీనివాస్,గడ్డం సంపత్‌పై ఆరు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందినట్లు వివరించారు. కోశాధికారిగా దాడి చిరంజీవి,సహాయ కార్యదర్శిగా గోలె రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దాడి భిక్షపతి, పోగుల రాజకుమార్ ఓటింగ్ ద్వారా ఎన్నికయ్యారు.మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నికైనట్లు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.ఈ ఎన్నికల ఫలితాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యుడు, ఎన్నికల అధికారి కందుకూరి సంజీవ్ ప్రకటించారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీ వుండగా కొంతమంది మరో సమూహంగా ఏర్పడి హసన్‌పర్తి మీడియా పాయింట్ పేరుతో పత్రికల్లో తప్పుడు ప్రకటనలు ఇవ్వడాన్ని అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీవ్రంగా ఖండించారు.వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరిని ప్రలోభాలకు గురిచేసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి ప్రకటనలను ప్రజలు నమ్మవద్దని, కమిటీల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.జర్నలిస్టులపై ప్రజల్లో అపనమ్మకం కలిగించే ప్రయత్నాలు చేస్తే భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతు ఒప్పందాల పేరుతో ప్రైవేట్ సంస్థల మాయాజాలం!

- కార్బన్ క్రెడిట్ల ముసుగులో భూముల వివరాలు, వ్యక్తిగత సమాచార సేకరణ?
- రైతుల సంతకాలు, వేలిముద్రలతో భవిష్యత్తులో హక్కులకు ముప్పు పొంచి ఉందా?
- అనుమానాస్పద ఒప్పందాలపై సమగ్ర విచారణ జరపాలి: రైతు నాయకుడు తొగరు చెన్నారెడ్డి



చెన్నారావుపేట,జోర్దార్:రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ సంస్థలు కొత్త తరహా ఒప్పందాల పేరుతో గ్రామాల్లోకి ప్రవేశిస్తున్నాయా? పర్యావరణ పరిరక్షణ, వరి సాగులో నీటి పొదుపు, కార్బన్ క్రెడిట్ల ప్రాజెక్టుల ముసుగులో రైతుల నుంచి సంతకాలు, వేలిముద్రలు సేకరిస్తున్న వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రైతులకు కలిగే ప్రయోజనాలపై స్పష్టత ఇవ్వకుండా, వారి భూముల వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో మిట్టి ల్యాబ్స్, ట్రాయి కన్జర్వ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థల పేరుతో కొందరు వ్యక్తులు రైతుల వద్దకు వెళ్లి 'రైతు ఒప్పంద పత్రం' పేరుతో సంతకాలు, బొటనవేలి ముద్రలు సేకరిస్తున్నారని పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు, రైతు నాయకుడు తొగరు చెన్నారెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి రైతులకు రక్షణ కల్పించాలని కోరుతూ బుధవారం మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ)కు వినతిపత్రం అందజేశారు.

లాభమెంత? హక్కుల బదిలీ ఎందుకు?

ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ.. వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించే ఏడబ్ల్యూడీ పద్ధతి, పర్యావరణ పరిరక్షణ, కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టుల పేరుతో ప్రైవేట్ సంస్థలు రైతులను సంప్రదిస్తున్నాయని తెలిపారు. అయితే ఆయా ఒప్పంద పత్రాల్లో రైతులకు కలిగే ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ రాయితీలు, చెల్లింపుల విధానం వంటి అంశాలపై స్పష్టత లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా రైతుల భూముల వివరాలు, వ్యక్తిగత సమాచారం, ఫొటోలను సేకరించడంతో పాటు వాటికి సంబంధించిన హక్కులను మూడో వ్యక్తులకు లేదా ఇతర వ్యాపార భాగస్వాములకు బదిలీ చేసుకునేలా కొన్ని నిబంధనలు ఉన్నట్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి నిబంధనలు భవిష్యత్తులో రైతుల డిజిటల్ సమాచారం, భూ సంబంధిత హక్కుల విషయంలో సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అవగాహన లేని రైతులే లక్ష్యమా?

కార్బన్ క్రెడిట్లు, సాంకేతిక ఒప్పందాలు, హక్కుల బదిలీ వంటి అంశాలపై గ్రామీణ రైతులకు పూర్తి అవగాహన ఉండదని, ఇదే అవకాశంగా తీసుకుని ఒప్పందాలపై సంతకాలు చేయించుకుంటే రైతులు భవిష్యత్తులో చట్టపరమైన చిక్కుల్లో పడే ప్రమాదం ఉందని చెన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఒప్పందంలోని ప్రతి నిబంధనను రైతులకు వివరించిన తర్వాతే వారి అంగీకారం తీసుకోవాలని స్పష్టం చేశారు.

వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించాలి

మండలంలో పర్యటిస్తున్న ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ అనుమతితో పనిచేస్తున్నాయా? వాటి ప్రాజెక్టులకు సంబంధిత శాఖల ఆమోదం ఉందా? రైతుల నుంచి సేకరిస్తున్న సమాచారాన్ని ఎక్కడ వినియోగిస్తున్నారు? ఒప్పందాల ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలేమిటి? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అనుమతి లేని లేదా అనుమానాస్పద ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయవద్దని వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. నిబంధనలపై స్పష్టత లేకుండా రైతుల నుంచి సంతకాలు సేకరిస్తున్న సంస్థలపై విచారణ జరిపి, తప్పులు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఒప్పందాలపై సంతకాలు చేసిన రైతులకు కూడా చట్టపరమైన రక్షణ కల్పించి తగిన మార్గదర్శకత్వం అందించాలని తొగరు చెన్నారెడ్డి కోరారు.రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యం కావాలి.. పర్యావరణ పరిరక్షణ పేరుతో రైతుల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలి

- నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి
- ఎక్సైజ్ అధికారులకు పీడీఎస్‌యూ నాయకుల వినతి



జమ్మికుంట,(జోర్దార్):జమ్మికుంట పట్టణం, మండలంతో పాటు ఇల్లంతకుంట మండల పరిధిలోని వైన్ షాపుల నుంచి బెల్టు షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ అనుబంధ పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగిడి కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపుల నుంచి బెల్టు షాపులకు పెద్ద ఎత్తున మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. పర్మిట్ రూములను అనుమతులకు మించి బార్లను తలపించేలా నిర్వహిస్తున్నారని, లైసెన్స్ ఒకరి పేరు మీద ఉంటే మరొకరు దుకాణాలను నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి అక్రమ వ్యవహారాలపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని కోరారు.బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల యాజమాన్యాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి లోకి, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

డప్పు చప్పుళ్ల మధ్య పోశమ్మ తల్లి కొలుపులు

కళాకారులకు తిరుపతి యాదవ్ ప్రోత్సాహం!



- మాదిగ డప్పు కళాకారులకు టీ-షర్టుల పంపిణీ
- అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి,జోర్దార్ ప్రతినిధి:రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోశమ్మ తల్లి కొలుపు మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామదేవత ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మాదిగ డప్పు కళాకారుల ప్రదర్శనను తిరుపతి యాదవ్ అభినందించారు. గ్రామీణ కళలు, సంప్రదాయాలను కాపాడుతూ తమ కళతో ఉత్సవాలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చిన కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో తన చేతుల మీదుగా వారికి టీ-షర్టులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోశమ్మ తల్లి చల్లని దీవెనలు రత్నాపూర్ గ్రామ ప్రజలతో పాటు మంథని నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,
యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

- బీజేపీ నాయకుల పిలుపు



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 18న కరీంనగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో దర్శినీ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల గణపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చేస్తున్న ఆరోపణలను బీజేపీ నాయకులు ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారాలను ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొట్టాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెల 18న జరిగే మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, మహిళా మోర్చా నాయకులు, కౌన్సిలర్లు కొలుగూరి సుమలత, దామెర అనుష, సబ్బని రమేష్, రావుల వేణు, యళ్ల సంజీవరెడ్డి, తిప్పబత్తిని రాజు, గంట సంపత్, నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, కొలిపాక శ్రీనివాస్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు మోటపోతుల రాకేష్, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసుల పంటలు, గుడిసెలు దగ్ధం

న్యాయం చేయాలని డిమాండ్



- 20 ఏళ్లుగా జీవనం సాగిస్తున్న గుత్తికోయ కుటుంబాలకు తీరని నష్టం
- బాధితులకు నష్టపరిహారం అందించి, ఘటనపై విచారణ జరపాలి: పీక కిరణ్ మౌర్య

పలిమెల,జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో ఆదివాసీ కుటుంబాలకు చెందిన పంటలు, గుడిసెలు, నిత్యావసర వస్తువులు ధ్వంసమైన ఘటనపై తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మౌర్య ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 20 ఏళ్లుగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని చిన్నపాటి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న గుత్తికోయ ఆదివాసీ కుటుంబాలు ఈ ఘటనతో తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. అటవీ అధికారుల చర్యల వల్ల తమ జీవనాధారం దెబ్బతిన్నదని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు.ఆదివాసీ గూడెం పెద్ద దుర్గా తెలిపిన వివరాల ప్రకారం.. ఎంతో కష్టపడి పండించిన వరి పంటను కోసి కుప్పలుగా వేసుకున్న సమయంలో అటవీ అధికారులు, మరికొందరు అక్కడికి వచ్చి మహిళలు, వృద్ధులను సైతం కత్తులతో బెదిరించారని ఆరోపించారు. సుమారు 20 నుంచి 25 బస్తాల ధాన్యం కుప్పలను ధ్వంసం చేయడంతో పాటు గుడిసెల వద్ద ఉన్న నివాస సామగ్రి, బియ్యం, ఇతర వస్తువులకు నిప్పు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో భయపడిన చిన్నపిల్లలు, మహిళలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అక్కడి నుంచి పరుగులు తీశారని తెలిపారు.విరసం నాయకుడు బాలసాని రాజయ్య మాట్లాడుతూ.. బాధితుల పంటలు, గుడిసెలతో పాటు తాగునీటికి ఉపయోగించే సాంప్రదాయ సొరకాయ బూరెలను కూడా ధ్వంసం చేశారని ఆరోపించారు.తినేందుకు దాచుకున్న బియ్యాన్ని మట్టిలో పారబోశారని, పంటలను కాపాడుకునేందుకు ఏర్పాటు చేసుకున్న మంచెలను తగలబెట్టారని తెలిపారు. వాటిపై కప్పుకునేందుకు వేసిన టార్పాలిన్లను ధ్వంసం చేయడంతో పాటు సెల్‌ఫోన్లను సైతం బలవంతంగా తీసుకెళ్లారని పేర్కొన్నారు. దీంతో బాధిత కుటుంబాలకు కనీసం తలదాచుకునేందుకు కూడా నీడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరపాలని పీక కిరణ్ మౌర్య కోరారు. నష్టపోయిన గుత్తికోయ కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని, బాధ్యులుగా తేలిన అటవీ అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీతో పాటు మంత్రులు సీతక్క, వడ్డూరి లక్ష్మణ్ స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాధితులు బర్సే దుర్గ, పోడియం భీమా, మడావి సుల, మాడవి జోగ, మాడవి లకమే, బడిసే దేవ తదితరులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. బాధిత కుటుంబాలను, నష్టపోయిన పొలాలను తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఐతే బాపు, తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు రామగిరి రాజు, మాల మహానాడు పలిమెల మండల అధ్యక్షుడు ఎర్ని సుధాకర్ తదితర ప్రజాసంఘాల నాయకులు సందర్శించారు.

ఐదేళ్ల నిరీక్షణకు తెర

రత్నాపూర్‌లో పోచమ్మ తల్లి కొలుపుల సందడి!



- గ్రామ కట్టుబాటుతో అంగరంగ వైభవంగా ఉత్సవాల ప్రారంభం
- గ్రామ ప్రజల సుఖసంతోషాలే లక్ష్యంగా వేడుకలు: సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి,జోర్దార్ ప్రతినిధి:గ్రామదేవతపై భక్తి.. ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే సంప్రదాయం.. ఐదేళ్లకోసారి జరిగే పోచమ్మ తల్లి కొలుపులతో రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బుధవారం గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో పోచమ్మ ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామమంతా భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ కొలుపులు గ్రామ కట్టుబాట్లు, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు.

గ్రామాల సుఖశాంతులే అమ్మవారికి మొక్కు

ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ కట్టుబాట్ల ప్రకారం పోచమ్మ కొలుపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని రైతులు, ప్రజలు, యువతతో పాటు అన్ని కులాలు, వర్గాల వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. రత్నాపూర్‌తో పాటు సరిహద్దు గ్రామాలైన కల్వచర్ల, పన్నూరు, నాగపల్లి, నవాబుపేట, బేగంపేట, మేడిపల్లి శివారు గ్రామాల ప్రజలు కూడా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా కనవేన సదానందం విరాళంగా అందించిన పోతరాజు విగ్రహాన్ని మధున పోచమ్మ వద్ద ఏర్పాటు చేశారు. గ్రామస్థుల సహకారంతో భక్తిశ్రద్ధల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు.నేడు పోచమ్మ బలి కార్యక్రమం ఉత్సవాల్లో భాగంగా గురువారం బొడ్రాయి వద్ద పోచమ్మ బలి కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. ఐదేళ్లకోసారి జరిగే గ్రామదేవత ఉత్సవాలు కావడంతో గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలవరం జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ పదవి

బీజేపీకి కేటాయించాలని వినతి



ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో, చింతూరు:పోలవరం జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ పదవిని బీజేపీ తరఫున గెలుపొందిన ఏకైక జెడ్పీటీసీ సభ్యుడు పాయం వెంకన్నకు కేటాయించాలని విలీన మండలాల నాయకులు కోరారు.ఈ మేరకు రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నివాసంలో నాయకులు నామాల శ్రీనివాసరావు, కొమ్మోజి ఈశ్వరరావు, బొల్ల ప్రసాదరావు, తుర్రం వెంకట నారాయణ ఆమెను కలిసి వినతిపత్రం సమర్పించారు. పోలవరం జిల్లాలోని దిగువ ప్రాంతానికి జెడ్పీ చైర్మన్ పదవి కేటాయించే అవకాశం ఉన్నందున, విలీన మండలాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు బీజేపీకి వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ క్వారీలపై సమగ్ర విచారణకు ఆదేశం



ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో, చింతూరు:పోలవరం జిల్లా గంగవరం మండలం జగ్గంపాలెం పంచాయతీ పరిధిలోని ఓజుబంధ గ్రామంలో అక్రమ నల్లరాయి క్వారీలు, పేలుళ్ల కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామసభ అనుమతులు, పర్యావరణ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటించకుండా క్వారీలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ క్వారీ లీజులు రద్దు చేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుంజా శ్రీను డిమాండ్ చేశారు.

స్కానింగ్ సెంటర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయండి



రాష్ట్ర వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ కొట్లాధి రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ వున్నారు. మన రాష్ట్రము లోని నగరాలలో, పట్టణాలు,మండలాలలో వీరి అవినీతి కి అడ్డు అదుపు లేదు.వివిధ సీజన్ లలో ప్రజలు ముఖ్యంగా మలేరియా,డెంగీ,టైఫాయిడ్,తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ యం. డి డాక్టర్ లను ఆశ్రయించడం తో ప్రతీ వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రైవేట్ ల్యాబులు,కి పంపుతూవున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఆటు డాక్టర్లకు తమ తమ ల్యాబుల నుండి కమీషన్ పొందుతూ వున్నారు.పరీక్షలు లో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్న కనీసం అయిదు వందల నుండి రెండు వేల రూపాయల మందులు రాస్తూ అటు మెడికల్ షాపులలో ఆదాయాన్ని కూడా పొందుతూ వున్నారు.కోన్ని ల్యాబ్ లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాలు ప్లేట్ లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నట్లు మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికంగా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తూ వున్నాయి.ఆయా ల్యాబ్ లలో వానిని చూసి నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు,మరియు ల్యాబ్ టెక్నీషియన్‌లు ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ వున్నారనే ఆరోపణలు విన వస్తూ వున్నాయి. సర్కారు ఆదేశాలను తుంగలో తొక్కి వారు రోగుల్లో భయాన్ని కల్గిస్తూ అక్రమంగా అందిన కాడికి దోచుకుంటూ వున్నారు. అవసరం లేకున్నా డాక్టర్లు స్కానింగ్ తప్పని సరని రోగులను కోరుతూ బలవంతం గా చేయిస్తూ వున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్,ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబు చిల్లు పడుతుంది. అయితే ఇది ఈ దోపిడీ పర్వం పై ప్రజల ఇబ్బందుల పై గతంలో అధికారులుస్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలనుసైతం తుంగలో తొక్కుతున్నారు.నియమ నిబంధనల నుసైతం పెడచెవినపెడుతూ స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్కాన్ సెంటర్ లలో,ల్యాబ్‌లలో అడ్డగోలు బిల్లులను తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కు పిండి మరీ బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం ఇటు ప్రజలను అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతుంది. ఇక సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో అలవాటుపడి ఎవరికీ ఏ మైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తుండడం అత్యంత దారుణమైన సిగ్గుచేటు చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.తెలుగు రాష్ట్రా లలో అన్ని జిల్లాలలో,పట్టణ కేంద్రాలలో వున్న స్కానింగ్ సెంటర్స్,ప్రైవేట్ ల్యాబ్‌లలో జరుగుతూ వున్న ఈ మోసాన్ని ప్రభుత్వము, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారంకి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఏంతో వుంది.

కామిడి సతీశ్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134.

ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు అప్రమత్తత

- వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం



రామగిరి, జోర్దార్ ప్రతినిధి:ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో వాతావరణ పరిస్థితులు మారి గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రామగిరి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి బి. శైలజారాణి సూచించారు.మంగళవారం రామగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, నీటి వనరుల పరిస్థితి, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని నివారించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు.

క్షేత్రస్థాయి సమస్యలపై చర్చ

ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు. గ్రామాల్లో తాగునీటి వనరులు, సరఫరా వ్యవస్థల పనితీరును పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

అధికారుల సమన్వయంతో ముందస్తు ప్రణాళిక

ఈ సమావేశంలో ఎంపీడీవో బి. శైలజారాణి, ఎంపీఓ సామ్మిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డి. రాజ్‌కుమార్ (ఇంట్రా), ఖలీల్ (గ్రిడ్), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్. మధు (ఇంట్రా), సాయికృష్ణ (గ్రిడ్), మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.రానున్న ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను ముందుగానే అంచనా వేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశం స్పష్టం చేసింది.

సింగరేణి అభివృద్ధిలో నిర్వాసితుల త్యాగాలు కనిపించవా?

పుట్ట మధూకర్ నిలదీత!

- కార్యాలయాల చుట్టూ తిరిగేది లేదు.. అధికారులే ప్రజల వద్దకు రావాలి!
- చివరి ఇల్లు ఖాళీ అయ్యే వరకు పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించాల్సిందే
- 800 ఇళ్లకు పరిహారం అందాల్సి ఉందని తెలిపారు



రామగిరి జోర్దార్ ప్రతినిధి:ఊరు ఖాళీ చేయమంటే సరిపోదు.. ఆ ఊరితో ముడిపడిన జీవితాలకు కూడా న్యాయం చేయాలి. భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించడం ప్రభుత్వంతో పాటు సింగరేణి యాజమాన్యం బాధ్యత. ఈ హక్కుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, అధికారులే ప్రజల వద్దకు వచ్చేలా ఐక్యంగా పోరాటం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత రాజాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఆయన నిర్వాసిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిహారం, పునరావాస ప్యాకేజీల విషయంలో జరుగుతున్న జాప్యంపై ఆరా తీసి, బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజాపూర్‌లో సుమారు 800 ఇళ్లకు పరిహారం అందాల్సి ఉందని ఆ కుటుంబాలకు న్యాయం జరగకపోవడం బాధాకరమని పుట్ట మధూకర్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం, ఎస్‌డీసీ కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. చివరి ఇల్లు ఖాళీ అయ్యే వరకు అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించాల్సిందేనని స్పష్టం చేశారు.

గతంలో పరిహారం ఇప్పించాం.. ఇప్పుడు వెనక్కి తగ్గేది లేదు!

తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వకీలుపల్లిలో 50 ఇళ్లు కూడా లేవని చెప్పిన పరిస్థితుల్లో 109 కుటుంబాలకు పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇప్పించిన విషయాన్ని గుర్తుచేశారు. సింగరెడ్డిపల్లి, పెద్దంపేట నిర్వాసితులకు కూడా సింగరేణి అధికారులతో పోరాడి ప్యాకేజీలు అందేలా కృషి చేశామని తెలిపారు.ఒక గ్రామం ఖాళీ కావడమంటే కేవలం ఇళ్లను వదిలి వెళ్లడం మాత్రమే కాదని, తరతరాలుగా కొనసాగిన మానవ సంబంధాలు, చెట్లు, చేమలు, పల్లెతో ఉన్న అనుబంధాలను కోల్పోవడమని పేర్కొన్నారు.

దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై రాజకీయ విమర్శలు!

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కుటుంబానికి మంథని ప్రాంతంతో ఓటు సంబంధమే తప్ప పేగుబంధం లేదంటూ పుట్ట మధూకర్ విమర్శించారు. అధికారంలో ఉన్నవారు ప్రజల సమస్యలపై బాధ్యతగా స్పందించాలని, ఉద్యోగాలు, పరిహారం, పునరావాసం వంటి అంశాల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వేల కోట్ల ఆదాయం వస్తే.. నిర్వాసితులకు న్యాయం చేయలేరా?

ప్రజల భూములను సేకరించి బొగ్గు వెలికితీస్తూ వేల కోట్ల ఆదాయం పొందుతున్న సింగరేణి సంస్థ, భూములు కోల్పోతున్న కుటుంబాలకు న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. ప్రజల త్యాగాలపై సంస్థ అభివృద్ధి జరుగుతున్నప్పుడు, నిర్వాసితుల జీవితాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యతను విస్మరించకూడదన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు నిర్వాసితుల పక్షానే!

తాను ఎమ్మెల్యేగా ఉన్నా లేకపోయినా ప్రజల హక్కుల కోసం పోరాడుతూనే ఉంటానని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. అవసరమైతే ప్రాణం పోయే వరకు నిర్వాసితుల పక్షాన నిలబడతానని ప్రకటించారు. ప్రజలు భయపడకుండా ఐక్యంగా ఉండి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుల్లల కిరణ్, సీనియర్ నాయకులు కలవేన రమేష్, కాదాసి రమేష్, సర్పంచులు కన్నవేణి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పాశం ఓదెలు, మాజీ ఎంపీటీసీ కామ శ్రీనివాస్, జిల్లా మాజీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు కలవేన సదానందం, కాపు రబోయిన భాస్కర్,
పుల్లల రాయమల్లు, పుల్లెల మల్లయ్య, కలవేన సంపత్, ఒల్లాల మల్లేష్, జెల్ల సంపత్, నూనేటి లింగయ్య, పొట్ల సతీష్, రత్నం, వేల్పుల ఆంజనేయులు, రౌత్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు జనసేన పార్టీ సన్నద్ధం



ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో చింతూరు:పోలవరం జిల్లా యటపాక మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ తెలిపారు. రాయనిపేట గ్రామంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో రాబోయే పంచాయతీ ఎన్నికలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి నాయకులు, జనసైనికులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొమ్ము వెంకటేష్, మోల సతీష్, గోవింద్ వెంకట్, రాపోలు కుమార్, గొడేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు వంద మందితో సమానం

- ఎప్పై సుధాకర్
- నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



రేగొండ/టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమని రేగొండ ఎప్పై సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు వంద మంది పోలీసులతో సమానమని, గ్రామాల్లో నిఘా వ్యవస్థ బలోపేతానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఏదైనా నేరం లేదా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

30వ రోజుకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 30వ రోజుకు చేరుకుంది. పువ్వులతో జేఏసీ ఎన్ హెచ్ ఎం అదిలాబాద్ అని అలంకరించి నిరసన తెలిపారు.

దాదాపు 21 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో కీలక సేవలందిస్తున్నప్పటికీ, ఉద్యోగులకు ఇప్పటికీ శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.
ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

బస్సులో నుంచి దూకి మహిళ మృతి



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:నిర్మల్ నుంచి ఆదిలాబాద్కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఆర్తి (30) ఇచ్చోడ సమీపంలోని జమ్మి ఎక్స్ రోడ్ వద్ద బస్సులో నుంచి కిందకు దూకింది. గమనించిన ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం అందించారు. సకాలంలో చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటీ రాకేష్, పైలట్ నాగోరావు సీపీఆర్ అందిస్తూ ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈసీజీ పరీక్ష అనంతరం ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఆదిలాబాద్ నుండి శబరిమలకు పాదయాత్ర



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:కఠిన నియమాలతో అయ్యప్ప స్వాములు దీక్షను చేపట్టారు. శబరిమలకు పాదయాత్రగా ఆదిలాబాద్ నుంచి స్వాములు బయలుదేరారు. రాం నగర్‌కు చెందిన ప్రశాంత్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 5వ సారి ఆదిలాబాద్ నుంచి శబరిమలకు స్వాములు బుధవారం పాదయాత్రగా బయలుదేరారు.
ముందుగా రాం నగర్‌లోని శివాలయంలో స్వాములు ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రను ప్రారంభించారు.
బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెనగంటి ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు చర్యలు



- శ్రీధర్ బాబు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, భూసేకరణ పనులను వేగవంతం చేసి అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాల కోసం ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకురావడానికి ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే భూసేకరణకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా జారీ చేయడం జరిగిందన్నారు.

రెడ్డిపల్లి శివారులో పేకాట స్థావరంపై

పోలీసుల దాడి

- నలుగురు పట్టుబాటు.. మరో ఎనిమిది మంది పరారీ
- రూ.39,940 నగదు, 5 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు స్వాధీనం



వీణవంక జోర్దార్ ప్రతినిధి:వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. గ్రామ శివారులోని వాగు ఒడ్డున మర్రిచెట్టు కింద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు.
ఈ దాడిలో నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడగా, మరో ఎనిమిది మంది అక్కడి నుంచి పరారయ్యారు. పట్టుబడిన వారిలో వీణవంకకు చెందిన బొంగోని రాజు, హుజూరాబాద్‌కు చెందిన ముద్దంగుల వెంకటేష్, ఓదెలకు చెందిన చిర్ల రమేష్, మల్లారెడ్డిపల్లికి చెందిన బుర్ర రమేష్ ఉన్నారు.పరారైన వారిలో వీణవంకకు చెందిన రెడ్డిమల్ల రాజు, ఓదెల మండలం శానగొండకు చెందిన మోటం మొగిలి, హుజూరాబాద్‌కు చెందిన ఆకునూరి అభి, పీట్ల శంకర్, పీట్ల వెంకటేష్, పీట్ల మధు గౌడ్, ఓదెలకు చెందిన మోటం అజయ్, చెర్ల అశోక్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దాడిలో రూ.39,940 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు.

శివరెడ్డిపేట పీఏసీఎస్ చైర్మన్‌గా బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి

వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:వికారాబాద్ నియోజకవర్గంలోని శివరెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా నియమితులైన బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
రైతుల సంక్షేమమే లక్ష్యంగా సంఘాన్ని బలోపేతం చేయాలని, రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు.
తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన స్పీకర్‌కు రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జోర్దార్ ప్రతినిధి, మొగుళ్లపల్లి:మొగుళ్లపల్లి మండలంలోని మోట్లపల్లి, కొరికిశాల, ములకలపల్లి, మొగుళ్లపల్లి, ఇస్సీపేట, రంగాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ట్రక్ సీట్లు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తుందని, ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, ప్రైవేటు వ్యాపారులకు విక్రయించినా క్వింటాల్‌కు రూ.3 వేలకుపైగా ధర పొందేలా చూసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, సొసైటీ చైర్మన్ నర్సింగరావు, జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు, ఎలే టి శివారెడ్డి, చాట్ల రవి, యూత్ అధ్యక్షుడు నీల రాజు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన
మాజీ ఎంపీ వినోద్ కుమార్



జోర్దార్ ప్రతినిధి, మొగుళ్లపల్లి:మండలంలోని పార్లపల్లి గ్రామ సర్పంచ్ జోరిక సదయ్య తల్లి లక్ష్మి మృతి చెందడంతో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కొరికిశాల గ్రామ మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుమారుడు జైశ్వంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాధిత కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, పార్టీ నాయకులు చదువు అన్నారెడ్డి, గడ్డం రాజు, శోభన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ల పోస్టుల అర్హుల అనర్హుల జాబితా విడుదల

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 16 అంగన్వాడీ టీచర్ల పోస్టులకు సంబంధించి అర్హులు, అనర్హుల జాబితాను సంబంధిత గ్రామపంచాయతీలకు పంపినట్లు సీడీపీఓ ప్రవళిక తెలిపారు. ఈ జాబితాను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని, డప్పు చాటింపు ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేయాలని సర్పంచులు, కార్యదర్శులకు సూచించినట్లు పేర్కొన్నారు.

జాబితాపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు హుజురాబాద్‌లోని దమ్మక్కపేట రోడ్డులో ఉన్న సీడీపీఓ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు.

నిర్మల్ రైతు గర్జన సభకు బయలుదేరిన కేటీఆర్



రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ 'రైతు గర్జన' పేరుతో సమరశంఖం పూరించిన విషయం తెలిసిందే. పదేళ్ల కేసీఆర్ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయడంతోపాటు నిర్మల్ వేదికగా అన్నదాతల సమస్యలపై గళమెత్తేందుకు బుధవారం సాయంత్రం 4 గంటలకు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో భారీ సభకు సర్వం సన్నద్ధమైంది.ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి బయలు దేరారు. కేటీఆర్ హైదరాబాద్‌లోని తన నివాసం నుండి బీఆర్ ఎస్ నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల మధ్య నిర్మల్‌లో జరగనున్న రైతు గర్జన సభకు బయలు దేరారు

రుతువిరతి అంటే ఏమిటి.. మహిళల్లో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. ఏం చేయాలి..?



రుతువిరతి అనేది మహిళల్లో సహజంగా జరిగే మార్పు. ఈ దశలో వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు పట్టడం, నెలసరి క్రమం తప్పడం వంటి శారీరక సమస్యల గురించి ఎక్కువగా చర్చిస్తుంటారు. అయితే ఉద్యోగాలు చేస్తున్న మహిళలపై రుతువిరతి ప్రభావం ఆరోగ్యానికే పరిమితం కావడం లేదు. ఏకాగ్రత తగ్గడం, మాట్లాడే టప్పుడు సరైన పదాలు గుర్తుకు రాకపోవడం, జ్ఞాపకశక్తి సమస్యలు, ఆందోళన, అలసట వంటి లక్షణాలు వారి ఉద్యోగ సామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రభావితం చేస్తున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఉమెన్స్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన కోసం పరిశోధకులు రెడిట్‌లోని వివిధ చర్చా వేదికల్లో మహిళలు పంచుకున్న 130 అనామక పోస్టులను విశ్లేషించారు. 2022 ఏప్రిల్ నుంచి 2024 జూలై మధ్య నమోదైన ఈ అనుభవాల ఆధారంగా రుతువిరతి, రుతువిరతికి ముందు దశ మహిళల వృత్తి జీవితం, ఉద్యోగ సంబంధాలు, పనితీరుపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో పరిశీలించారు.

లక్షణాలు ఎలా ఉంటాయి..

అధ్యయనంలో ప్రధానంగా గుర్తించిన సమస్యల్లో మెదడులో మబ్బులు కమ్ముకున్నట్లుగా అనిపించే పరిస్థితి ఒకటి. దీన్నే బ్రెయిన్ ఫాగ్ అంటారు. కొందరు మహిళలు మాట్లాడేటప్పుడు పదాలు గుర్తుకు రాకపోవడం, సమావేశాల్లో చెప్పాలనుకున్న విషయాన్ని మర్చిపోవడం, ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గినట్లు అనిపించడం వంటి సమస్యలను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించే మహిళలకు ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. పనులను గతంలోలాగా వేగంగా పూర్తి చేయలేక పోవడం వల్ల తమ సామర్థ్యంపై తమకే సందేహాలు కలుగుతున్నాయి. పనితీరు సమీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయేమోనని, సహోద్యోగులు లేదా ఉన్నతాధికారులు తమను అసమర్థులుగా భావిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. కొందరు ఉద్యోగ భద్రత గురించి కూడా భయపడినట్లు అధ్యయనం గుర్తించింది. అయితే సమస్యలను అర్థం చేసుకుని సహకరించే అధికారులు ఉన్నప్పుడు మహిళలు ఈ పరిస్థితిని మెరుగ్గా ఎదుర్కోగలిగారు.

ఉద్యోగ జీవితంపైనా ప్రభావం..

వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు పట్టడం వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. దీనికి తోడు అలసట, తలనొప్పి, మానసిక స్థితిలో మార్పులు, ఆందోళన వంటి సమస్యలు కూడా ఎదురవుతాయి. నిద్ర సరిగా లేకపోవడం వల్ల మరుసటి రోజు ఏకాగ్రత తగ్గుతుంది. పనితీరుపై ఆందోళన పెరిగితే మానసిక ఒత్తిడి మరింత ఎక్కువవుతుంది. ఇలా ఒక సమస్య మరొక సమస్యకు కారణమవుతూ మహిళల రోజువారీ ఉద్యోగ జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. అయితే ఈ మార్పులన్నీ ప్రతికూలంగానే ఉండవని అధ్యయనం తెలిపింది. కొందరు మహిళలు రుతువిరతి దశను తమ వృత్తి జీవితాన్ని తిరిగి సమీక్షించుకునే అవకాశంగా భావించారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి పని వేళలను మార్చుకోవడం, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయడం, ఇతర వృత్తులను ఎంచుకోవడం, సొంత వ్యాపారాలు ప్రారంభించడం వంటి ఆలోచనలు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యానికి, వ్యక్తిగత సంతృప్తికి ప్రాధాన్యం ఇస్తూ తమ కెరీర్‌లో కొత్త నిర్ణయాలు తీసుకున్నవారూ ఉన్నారు.

తగ్గుతున్న సామర్థ్యం..

భారత్‌లోనూ ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో రుతువిరతి సమస్యలపై అవగాహన, చర్చలు ఇంకా పరిమితంగానే ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో 45 నుంచి 65 ఏళ్ల వయసున్న 280 మంది ఉద్యోగినులపై 2026లో నిర్వహించిన మరో అధ్యయనంలో 73.2 శాతం మంది మధ్యస్థం నుంచి తీవ్రమైన రుతువిరతి లక్షణాలను ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది. నిద్ర సమస్యలు, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బందులు వారి ఉద్యోగ సామర్థ్యాన్ని తగ్గించినట్లు గుర్తించారు. ముఖ్యంగా శారీరక శ్రమ ఎక్కువగా ఉండే ఉద్యోగాలు చేసే మహిళల్లో సమస్యల ప్రభావం అధికంగా కనిపించింది. అందువల్ల కార్యాలయాల్లో రుతువిరతిపై అవగాహన కల్పించడం, అవసరమైనప్పుడు పని వేళల్లో వెసులుబాటు ఇవ్వడం, పని ఒత్తిడిని తగ్గించడం, తగిన విశ్రాంతి, వైద్య సదుపాయాలు అందించడం అవసరం. కార్యాలయాల్లో సరైన ఉష్ణోగ్రత, గాలి ప్రసరణ, తాగునీరు, వ్యక్తిగత అవసరాల కోసం సౌకర్యాలు కల్పించాలి. రుతువిరతి అనేది మహిళల వృత్తి సామర్థ్యం తగ్గిపోయిందని అర్థం కాదు. ఈ దశలో ఎదురయ్యే శారీరక, మానసిక సమస్యలను గుర్తించి తగిన సహకారం అందిస్తే మహిళలు తమ ఉద్యోగాలను, వృత్తిపరమైన లక్ష్యాలను కొనసాగించగలుగుతారని అధ్యయనం సూచిస్తోంది

వెనుకబడిన తరగతులకు చెందిన వారు తీవ్రమైన చలి
ఎండలను తట్టుకోలేరు.. అధ్యయనంలో వెల్లడి..



దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పరిస్థితుల్లో జీవిస్తున్నవారికి తీవ్రమైన ఎండలు, చలి సమయంలో మరణించే ప్రమాదం సాధారణ వ్యక్తులతో పోలిస్తే పది రెట్లకు పైగా ఉంటుందని తాజా అధ్యయనం వెల్లడించింది. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన ప్రకారం.. ఆరోగ్య సమస్యలు ఉండడంతోపాటు సామాజిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిలో తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల మరణాల ముప్పు గణనీయంగా పెరుగుతోంది. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన వేడిగాలుల తీవ్రత, తరచుదనం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అధ్యయనం ప్రాధాన్యం సంతరించుకుంది. తీవ్రమైన చలి సంఘటనలు కొంత తగ్గినప్పటికీ, చలి కూడా ప్రజారోగ్యానికి ముప్పుగానే కొనసాగుతోంది. భవిష్యత్తులో ఉష్ణోగ్రతల తీవ్రత కారణంగా సంభవించే మరణాల శాతం మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే మరింత ముప్పు..

సాధారణంగా మన శరీరం అంతర్గత ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుకునేందుకు కొన్ని సహజ ప్రక్రియలను ఉపయోగిస్తుంది. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట పట్టడం, రక్తనాళాలు వ్యాకోచించడం ద్వారా శరీరంలోని వేడిని బయటకు పంపిస్తుంది. చలి సమయంలో రక్తనాళాలు కుచించుకుపోయి, శరీరం అదనపు వేడిని ఉత్పత్తి చేస్తుంది. అయితే గుండె, మూత్రపిండాలు, జీవక్రియకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ఈ ప్రక్రియలు సమర్థవంతంగా పనిచేయవు. దీనికి తోడు సామాజిక, ఆర్థిక పరిస్థితులు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. సరైన గాలి ప్రసరణ, ఉష్ణోగ్రత నియంత్రణ లేని ఇళ్లలో నివసించేవారు తీవ్రమైన ఎండలు లేదా చలి నుంచి తమను తాము కాపాడుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. శీతలీకరణ, వేడి అందించే పరికరాలు అందుబాటులో లేకపోవడం కూడా శరీరంపై ఒత్తిడిని పెంచుతుంది.

అధ్యయనంలో ఏం తేలింది..?

ఈ అధ్యయనం కోసం ఫిన్లాండ్‌కు చెందిన 2,75,763 మంది, బ్రిటన్‌కు చెందిన 9,681 మంది పెద్దల ఆరోగ్య సమాచారాన్ని పరిశోధకులు విశ్లేషించారు. మధుమేహం, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండాల వ్యాధులు సహా 17 రకాల దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితులను వైద్యపరమైన ముప్పుగా పరిగణించారు. సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని వారు నివసించే ప్రాంతాల ఆధారంగా అంచనా వేశారు. వ్యక్తిగత ఆదాయం, ఇంటి పరిస్థితులు లేదా వేడి, చల్లదనాన్ని నియంత్రించే సదుపాయాలను నేరుగా పరిశీలించలేదు. ప్రతి ప్రాంతంలో ఏడు రోజుల సగటు ఉష్ణోగ్రత అత్యధికంగా లేదా అత్యల్పంగా నమోదైన 2.5 శాతం కాలాలను తీవ్రమైన ఉష్ణోగ్రతలుగా పరిగణించారు. ఫిన్లాండ్‌లో ఏడు రోజుల సగటు ఉష్ణోగ్రత 20.4 డిగ్రీల సెల్సియస్ దాటినప్పుడు సాధారణ ఉష్ణోగ్రతలతో పోలిస్తే మరణాల రేటు 1.4 రెట్లు ఎక్కువగా నమోదైంది. మైనస్ 11.4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉన్న సమయంలో మరణాల రేటు 1.1 రెట్లు పెరిగినట్లు కనిపించినప్పటికీ, ఈ పెరుగుదల గణాంకపరంగా నిర్ధారణ కాలేదు. బ్రిటన్‌లోనూ దాదాపు ఇలాంటి ఫలితాలే కనిపించాయి. రెండు రకాల ముప్పులు ఉన్నవారిలో తీవ్రమైన ఉష్ణోగ్రతలతో సంబంధం ఉన్న అదనపు మరణాల ప్రమాదం పది రెట్లకు పైగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.

భూతాపం మరింత పెరిగితే మరణాల ముప్పు అధికం..

భవిష్యత్తులో భూతాపం ఒక డిగ్రీ నుంచి నాలుగు డిగ్రీల వరకు పెరిగితే, తీవ్రమైన ఉష్ణోగ్రతల కారణంగా సంభవించే మరణాల శాతం సుమారు ఒక శాతం నుంచి ఐదు శాతానికి పైగా పెరుగుతుందని వాతావరణ నమూనాల అంచనాలు సూచించాయి.

ఫిన్లాండ్‌లో చలి సమయంలో అత్యవసర ఆసుపత్రి సందర్శనలు తొమ్మిది శాతం తగ్గగా, తీవ్రమైన వేడి సమయంలో ఐదు శాతం పెరిగాయి. అయితే చలి సమయంలో ఆసుపత్రికి వెళ్లేవారి సంఖ్య తగ్గిందంటే ఆరోగ్య సమస్యలు తగ్గినట్లు కాదు. వాతావరణ పరిస్థితుల వల్ల ప్రయాణం చేయలేకపోవడం కూడా దీనికి కారణం అవుతుంది.

ఈ పరిశోధన ఫిన్లాండ్, బ్రిటన్‌లోని కొన్ని వర్గాల సమాచారంపైనే ఆధారపడింది. కాబట్టి ఫలితాలను అన్ని దేశాలకు వర్తింపజేయలేమని పరిశోధకులు స్పష్టం చేశారు. పైగా ఇది పరిశీలనాత్మక అధ్యయనం కావడంతో తీవ్రమైన ఉష్ణోగ్రతలే నేరుగా మరణాలకు కారణమయ్యాయని నిర్ధారించలేదు. అయినప్పటికీ దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి ప్రత్యేక రక్షణ చర్యలు అవసరమని ఈ అధ్యయనం సూచిస్తోంది. ఇళ్లలో సరైన గాలి ప్రసరణ, ఉష్ణోగ్రత నియంత్రణ సదుపాయాలు కల్పించడం, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం, వేడిగాలులు, చలి సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్ ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్‌ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూ మరేషన్ పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ



సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు డు ధ్రువీకరణ ఎందుకివ్వాలి ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ధ్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

తెలంగాణ కాంగ్రెస్‌లో మీడియా నియామకాలపై చామల క్లారిటీ.. త్వరలోనే కొత్త జాబితా



హైదరాబాద్, నవంబర్ 11: టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ వింగ్ చైర్మన్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విడుదల చేసిన 20 మంది మీడియా ప్యానలిస్టులు, కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల నియామకాలను తెలంగాణ కాంగ్రెస్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ అంశం టీ.కాంగ్రెస్‌లో తీవ్ర గందరగోళానికి దారి తీసింది. దీనిపై తాజాగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. వివరణ ఇచ్చారు.(బుధవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో తనకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టం చేశారు. ఇద్దరం కలిసే జాబితాను తయారు చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే చిన్న టెక్నికల్ ప్రాబ్లం వల్ల లిస్ట్ ఆగిపోయిందని వివరించారు. లిస్ట్ ఏమీ ఆగిపోదని.. ఇంకొన్ని పేర్లు కలిపి కొత్త జాబితాను విడుదల చేస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో కొత్త లిస్ట్‌ను ప్రకటించనున్నట్లు ఎంపీ తెలిపారు.మంచి చేసే ఓర్చుకోలేని వాళ్లు ఉంటారని ఎంపీ వ్యాఖ్యానించారు. కొంత మంది ఎమ్మెల్యేలు కాల్ చేసింది నిజమే అని.. పని చేసే వాళ్లకు పదవులు ఇస్తున్నప్పుడు ఎమ్మెల్యేలు అడ్డుకోవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు అభద్రతతో టెన్షన్ పడినట్లు తెలిపారు. వాళ్లకు తెలియకుండా లిస్ట్ ఇచ్చామని కొందరు ఎమ్మెల్యేలు ఫోన్ చేశారన్నారు. ఎమ్మెల్యేలు లీడర్లను తయారు చేయాలన్నారు. సామ రామ్మోహన్ పెట్టిన టాలెంట్ టెస్ట్ గురించి తనకు చెప్పలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్ :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హనుమకొండ పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత దాస్యం వినయ్ భాస్కర్‌ను ఈ ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసు లు, ఆయన బయటకు రాకుండా నిర్బంధించారు.కాజీపేట పరిధిలోని వైఎస్సార్ నగర్ నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే, డిప్యూటీ సీఎం భట్టి



విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఈ క్రమంలో వినయ్ భాస్కర్ స్పందిస్తూ... "వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు న్యాయం చేయకపోతే భట్టి పర్యటన అడ్డుకుంటాం. పట్టాలపై స్పష్టమైన ప్రకటన చేయాలి.. లేదంటే నిరసన తప్పదు" అని స్పష్టం చేశారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. వినయ్ భాస్కర్ ఇంటి వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, స్థానికంగా ఉన్న పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలను కూడా ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు.

22ఏ చిక్కులు - యజమానుల తిప్పలు (యూఎల్‌సీ) రిజిస్ట్రేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు

హైదరాబాద్ :నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చేరిన స్థిరాస్తులకు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా విముక్తి లభించడం లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్, అసైన్డ్, వక్ఫ్, భూదాన్, దేవాదాయ తదితర భూములుగా నమోదైన ప్రైవేట్ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేకంగా మెమో నంబర్ 47934ను జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ఈ మెమో జారీ చేశారు.కానీ కొత్తగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్?సీ) కింద ఉన్నాయని వెలుగు చూస్తున్న స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద వివిధ పద్ధతుల్లో కొనుగోలు చేసినవి, వేలం పాట తర్వాత లే అవుట్లుగా మారినవి, హెచ్ఎండీఏ లే అవుట్లు చేసి విక్రయించినవి, వివిధ జీవోలతో క్రమబద్ధీకరణ అయిన స్థలాలు, ఒకే సర్వే నంబరులో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు ఉన్నవి, కోర్టు ఉత్తర్వులతో రిజిస్ట్రేషన్లు జరిగిన స్థలాలు ఇలాంటి స్థిరాస్తుల సర్వే నంబర్లు 22ఏ నుంచి తీసేయకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రిజిస్ట్రేషన్ తిరస్కరిస్తున్న అధికారులువిక్రయానికో, కుదువ పెట్టడానికో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లేదాకా వారి ఆస్తి నిషేధిత జాబితాలో ఉందన్న విషయం చాలా మందికి తెలియడం లేదు. ప్రభుత్వం మెమో జారీ చేసినా, అది పాత



దరఖాస్తులకేనంటూ సబ్ రిజిస్ట్రార్లు సున్నితంగా తిరస్కరిస్తున్నారు. మీ ఆస్తిని రీ సర్వే చేయించుకుని రావాలని సూచిస్తున్నారు.సర్వేకు దరఖాస్తు చేస్తే చాలా రోజులు పడుతోందని యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూఎల్‌సీ జాబితా నుంచి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 2600 ఎకరాల వరకు విస్తీర్ణాన్ని తీసివేయాల్సి ఉంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ యూఎల్‌సీ సమస్యలు భారీగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని వల్లభ్‌నగర్, అల్వాల్, శేరిలింగంపల్లి, రామంతాపూర్, మణికొండ, మాదాపూర్, కాప్రా తదితర ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు ఉన్నాయి.నిబంధనలు లేవంటూహైదరాబాద్ మణికొండలో సర్వే నంబర్ 70లో ఉన్న తమ ఫ్లాట్ విక్రయ రిజిస్ట్రేషన్ కోసం ఆ యజమాని ప్రయత్నిస్తే అది అర్బన్ ల్యాండ్? సీలింగ్ జాబితాలో ఉందని సబ్ రిజిస్ట్రార్ తిరస్కరించారు. ఎక్కడో ఒక మూల చిన్న విస్తీర్ణం యూఎల్‌సీకి సంబంధించినది ఉండడమే దీనికి కారణంగా చూడొచ్చు. స్థానిక సంస్థల అనుమతి పత్రాలుంటే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం సెప్టెంబర్ 24న జారీ చేసిన ఉత్తర్వులున్నా కూడా అవి పాత దరఖాస్తులకే వర్తిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఆర్డీవోను, కలెక్టర్‌ను సంప్రదించినా ఈ అంశంలో స్పష్టత లేదన్నారని కక్షిదారు ఆవేదన వ్యక్తం చేశారు.' 8 వేలు, ఇంకొన్ని కలిపి దాదాపు 13 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. కోర్టుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. ఇవి పూర్తికాగానే కొత్త దరఖాస్తులు తీసుకుంటాం. లాంటి పరిస్థితే ఎదురైంది. రిజిస్ట్రేషన్?కు వెళితే స్థలం ఉన్న సర్వే నంబరు 22ఏ జాబితాలో ఉందని అధికారులు తిరస్కరించారు. హెచ్ఎండీఏ నుంచి స్పష్టతనిస్తూ సర్టిఫికెట్ సమర్పించినా, రీ సర్వే చేయించి సర్టిఫైడ్ కాపీ తీసుకుని రావాలని అధికారులు సూచించారని బాధితుడు వాపోయారు.

మత్తు ముఠాల వెన్నులో వణుకు పుట్టిస్తోన్న 'ఈగల్' - 'ఫాలో ద మనీ'తో రూ.100 కోట్ల ఆస్తుల జప్తు

హైదరాబాద్ :తెలంగాణ ఈగల్ ఫోర్స్ వరుస దాడులతో మత్తు ముఠాలను హడలెత్తిస్తోంది. గ్రాము మత్తు పదార్థం దొరికినా సరే అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు సప్లై చేశారు? అమ్మేదెవరు? కొనేదెవరు? అని ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ నిందితులకు ఊపిరి ఆడకుండా చేస్తోంది.దిల్లీ, ముంబయి, ఒడిశా, గోవా, బెంగళూరు తదితర రాష్ట్రాలు, నగరాల్లో వరుసగా ఆపరేషన్లు నిర్వహిస్తూ నిందితుల్ని వేగంగా అరెస్టు చేస్తోంది. తాజాగా ఫతేనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఓ వృద్ధురాలిని అరెస్టు చేసింది. ఆమె దగ్గర గంజాయి కొనుగోలు చేస్తున్న 70 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది దాదాపు 800 మంది మత్తు పదార్థాలు వినియోగించినట్లు గుర్తించారు.బాలానగర్‌లో 10 గ్రాముల గంజాయితో ఒకరు పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి దగ్గర



కొంటున్న 230 మంది పైన పలు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. గంజాయి ఒడిశా నుంచి వస్తున్నట్లు విషయం బయటపడింది. ఈగల్ స్పెషల్ టీం అక్కడికి వెళ్లి ఐదుగురిని అరెస్టు చేసి హైదరాబాద్?కు తీసుకువచ్చారు. చిన్న మొత్తంలో స్వాధీనం చేసుకున్న గంజాయి ఆధారంగా 240 మందిపై ఈగల్ అధికారులు కేసు నమోదు చేయడం గమనార్హం.రాజధాని హైదరాబాద్?పై ప్రధాన దృష్టిహైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ తయారీ, రవాణా జరుగుతున్నట్లు ఈగల్ దర్యాప్తులో బయటపడింది. నిందితులు హైదరాబాద్? నగరంలోని ఖాయిలాపడ్డ ఫ్యాక్టరీల్లో గుట్టుగా డ్రగ్స్ తయారు చేస్తున్నారు. ఇటీవల బీబీనగర్ కేసు దీనికి ఉదాహరణగా చూడొచ్చు. బీబీనగర్‌లో 27.2 కిలోల మెఫిడ్రిన్, 56.98 కిలోల అసిటిన్ లభించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై దర్యాప్తు ప్రారంభించగా కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్, మౌలాలిలోని ఎస్ఎం ల్యాబ్స్‌లలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి వాటిని మూసేశారు.ఆస్తుల్ని జప్తు చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు. 171 మంది నిందితుల ఆస్తుల వివరాలు సేకరించాలని ఈగల్ అధికారులు పోలీస్ శాఖలోని పలు యూనిట్లకు లేఖలు పంపారు.

భారీ డిస్కౌంట్లు ఇస్తామంటే నమ్మొద్దు: టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో



హైదరాబాద్, నవంబర్ 11: రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా నకిలీ ఆన్‌లైన్ ప్రకటనలు, క్రెడిట్, డెబిట్ కార్డుల పేరుతో ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని.. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ప్రజలకు పబ్లిక్ అడ్వైజరీ జారీ చేసింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల పేరుతో.. వల పన్ని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఇందుకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ముందుగా.. బ్రాండెడ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులపై భారీ డిస్కౌంట్లంటూ ప్రకటనలు ఇచ్చి.. అనంతరం డిజిటల్ వాలెట్లు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తారని.. ఆ తర్వాత నకిలీ ఆర్డర్ కన్ఫర్మేషన్ పంపి డెలివరీ ఆలస్యమంటూ..డబ్బులు తీసుకున్న తర్వాత బాధితుల ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడంతో పాటు.. నకిలీ వెబ్‌సైట్లను కూడా మాయం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు వస్తువులు అందకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

15 ఏళ్ల తర్వాత లంచం కేసులో తీర్పు.. మాజీ సీఐకి ఏడాది జైలు

నిజామాబాద్, నవంబర్11:



జిల్లాలో పోలీస్ శాఖలో సీఐగా విధులు నిర్వహించిన ధారావత్ బాలాజీ.. లంచం కేసులో దోషిగా ట్రయిల్ కోర్టు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో అతడికి కోర్టు జైలు శిక్ష విధించింది. 2011లో లంచం డిమాండ్ చేశారనే ఆభియోగంతో అతడిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.15 ఏళ్ల తర్వాత ఈ కేసులో కోర్టు తీర్పు వెలువరించింది. ఒక్కో అభియోగంపై ఏడాది కఠిన కారాగార శిక్ష విధించాలని కోర్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏకకాలంలో రెండు శిక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది.అలాగే ధారావత్ బాలాజీకి రూ.10 వేల జరిమానా కూడా కోర్టు విధించింది. గతంలో డచ్‌పల్లిలో ధారావత్ బాలాజీ సీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కేసులో బాధితుల నుంచి లంచం డిమాండ్ చేశారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అతడిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాంతో ఈ కేసులో సుదీర్ఘ విచారణ తర్వాత మాజీ సీఐకు కోర్టు కఠిన కారాగార శిక్ష విధించింది.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు - ఈ నెల 20 వరకు రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్:పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న సమ్మిట్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాలకు చెందిన సమావేశాలు, ప్రదర్శనలు జరిగేలా ప్రణాళిక చేశారు. సమ్మిట్‌లో తొమ్మిది ప్రధాన ఎక్స్‌పోలు, కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, వ్యాపార ప్రతినిధులు, స్టార్టప్ సంస్థలు, పారిశ్రామిక రంగ నిపుణులు ప్రత్యేక సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం వెల్లడించింది. గతేడాది గ్లోబల్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి ప్రదర్శన ప్రాంగణాన్ని భారీగా విస్తరిస్తున్నారు.



ఫ్రమ్ ప్లెడ్జ్ టు ప్రొడక్ట్ నినాదంతో సదస్సు కార్యక్రమాలను రూపొందించారు. పెట్టుబడి హామీ, భూమి కేటాయింపు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన, ఉత్పత్తి ఇలా 5 దశల్లో పెట్టుబడి ప్రయాణాన్ని వివరించనున్నారు. ప్రారంభ ప్లీనరీతో పాటు 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాల వారీగా సమావేశాలు జరగనున్నాయి. ఇంజిన్స్ ఆఫ్ తెలంగాణ, ది వైదర్ ఎకానమీ, ది తెలంగాణ స్టాక్, ది సోషల్ సెక్టార్ ఫోరం పేర్లతో ఈ హాళ్లను ఏర్పాటు చేస్తారు. పారిశ్రామికవేత్తలు, మం త్రుల మధ్య ప్రత్యక్ష చర్చలకు సీఈ వో-మంత్రి డీల్ ఫ్లోర్, ప్రభుత్వ-వ్యాపార సంస్థల సమన్వయానికి ప్రత్యేక డెస్క్ అందుబాటులో ఉంటు ంది.విడుదల చేయ నున్నారు. ఆసక్తి ఉన్న స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. రక్షణ రంగానికి పెద్దపీట వేయనున్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు వ్యాపార ప్రదర్శనలు నిర్వహించి, 10 నుంచి 13 వరకు ప్రజల సందర్శనకు అవకాశం కల్పిస్తారు. సదస్సు ప్రారంభం రోజు ప్రత్యేక ఏరోబాటిక్ ఎయిర్ షో నిర్వహించనున్నారు. రక్షణ, అంతరిక్షం, ఏరోస్పేస్ రంగాల నుంచి 35, ఆరోగ్య, బయో టెక్నాలజీ, ఔషధ రంగాల నుంచి 30 స్టార్టప్‌లు పాల్గొంటాయి. వ్యవసాయం, ఇంధనం, వైద్యం, విద్య, ప్రజా మౌలిక సదుపాయాల రంగాల్లో వినూత్న ఆలోచనలను ఆహ్వానిస్తున్నారు. యా నిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాలకు చెందిన ఇండియాజాయ్-2026 కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుంచి 13 వరకు నిర్వహిస్తారు. 300 మంది కూర్చునేలా ఈ-స్పోర్ట్స్ అరేనా ఏర్పాటు చేస్తారు. క్రియేటర్స్ కార్నర్‌ను కామిక్ కాన్‌తో కలిసి నిర్వహించనున్నారు. 60 కంపెనీలు తమ ఉత్పత్తులు, సాంకేతికతను ప్రదర్శించనున్నాయి. తెలంగాణ పెవిలియన్‌లో ఇఖత్, బతుకమ్మ థీమ్‌తో అలంకరణ, ప్రత్యక్ష చేనేత ప్రదర్శన, 360 డిగ్రీల ప్రొజెక్షన్ హాలు, కాకతీయ శిల్పకళ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

తండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆర్యవీర్ సెహ్వాగ్



భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ అండర్-19 ఆసియా కప్‌లో అదరగొట్టాడు. యూఏఈతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఏకంగా 160 పరుగులు చేసి తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. మ్యాచ్‌కు ముందు భారీ స్కోరు చేస్తానని మాటిచ్చానని, ఇప్పుడు దాన్ని నెరవేర్చానని చెప్పాడు. అంతేకాదు.. తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని వెల్లడించాడుతండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆర్యవీర్యూఏఈతో జరిగిన గ్రూప్-ఏ చివరి మ్యాచ్‌లో ఆర్యవీర్ ఆరంభంలో చాలా నెమ్మదిగా ఆడాడు. పిచ్‌పై బంతి కొంత తిరుగుతుండటంతో ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. మొదట్లో డాట్ బాల్స్ ఎక్కువైనా వాటి గురించి ఆందోళన చెందలేదని చెప్పాడు. 40 ఓవర్లకు పైగా క్రీజులో ఉండి భారీ స్కోరు చేయాలని ముందే నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. తన తండ్రికి ఇచ్చిన మాటను నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నాడు.168 బంతుల్లో 160 పరుగులుఆర్యవీర్ తన ఇన్నింగ్స్‌లో 168 బంతులు ఎదుర్కొని 17 ఫోర్లు, 7 సిక్సర్లతో 160 పరుగులు చేశాడు. 131 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న అతడు.. ఆ తర్వాత బ్యాటింగ్ వేగం పెంచాడు. ముఖ్యంగా చివరి 50 పరుగులను వేగంగా సాధించి ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. వికెట్ పడకుండా క్రీజులో నిలబడటంతో పాటు చెత్త బంతులను వదలకుండా శిక్షించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు.వినీత్‌తో కలిసి భారీ భాగస్వామ్యంటాస్ గెలిచిన యూఏఈ తొలుత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ 17 పరుగులకే వెనుదిరిగినా.. ఆర్యవీర్ తన ఆటను కొనసాగించాడు. మరో బ్యాటర్ వీకే వినీత్‌తో కలిసి రెండో వికెట్‌కు 193 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వినీత్ 69 బంతుల్లో 67 పరుగులు చేశాడు. వీరిద్దరి అద్భుత ఆటతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది.70 పరుగుల తేడాతో గెలిచిన భారత్
భారత్ నిర్దేశించిన 310 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో యూఏఈ 239 పరుగులకే ఆలౌటైంది. అహ్మద్ ఖుదాదాద్ 74 పరుగులతో పోరాడగా.. నూరుల్లా అయూబీ 39 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో ఇషాన్ సూద్ 37 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో భారత్ 70 పరుగుల తేడాతో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు నవంబర్ 12న జరిగే సెమీఫైనల్‌లో అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. పాకిస్థాన్‌తో ఓటమి తర్వాత భారత యువ జట్టు ఈ విజయంతో తిరిగి పుంజుకుంది.

బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ అలర్ట్.. డిసెంబర్ 31 వరకు ఛాన్స్..



బ్యాంక్ ఖాతాదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిగ్ అలర్ట్ జారీ చేసింది. బ్యాంక్ ఖాతాదారులు తప్పనిసరిగా తమ బ్యాంక్ అకౌంట్‌కు కేవైసీ అప్డేట్ పూర్తి చేసుకోవాలని స్పష్టం చేసింది. ఇందుకోసం అక్టోబర్ 21 నుంచి మొదలైన ప్రత్యేక శిబిరాలు డిసెంబర్ 31 వరకు కొనసాగుతాయని తెలిపింది. మీ సమీపంలోని ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను సమర్పించి కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చని సూచించింది. కేవైసీ అప్డేట్ చేసుకోవడం వల్ల మీ అకౌంట్ యాక్టివ్‌గా ఉంటుందని, బ్యాంకు సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా పొందవచ్చని తెలిపింది. కేవైసీ అప్డేట్ చేసుకోకపోతే అకౌంట్ ఇనాక్టివ్‌గా మారడం వల్ల లావాదేవీలు నిర్వహించలేరని పేర్కొంది.
కేవైసీ అప్డేట్ కోసం అవసరమైన పత్రాలు
-కేవైసీ వివరాల్లో ఎలాంటి మార్పులు లేకపోతే(వ్యక్తిగత వివరాలు) స్వీయ ప్రకటన ద్వారా ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్, మొబైల్, వాట్సప్ బ్యాంకింగ్, ఏటీఎం, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోండి
-వ్యక్తిగత వివరాల్లో మార్పులు ఉంటే ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, చీ=జు-ూా జాబ్ కార్డ్, జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం సమర్పించి ఆన్‌లైన్‌లో కేవైసీ అప్డేట్ చేయవచ్చు. ఇందుకోససం ఆన్ లైన్ ద్వారా ఆధార్ ఓటీపీ, వీడియో కేవైసీ ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఆఫ్‌లైన్‌లో బ్యాంక్ కేవైసీ అప్డేట్ చేసుకోవడం ఎలా..?సమీపంలో మీ బ్యాంక్‌కు సంబంధించిన ఏదైనా బ్రాంచ్‌ను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పించ డం ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చు. ఇక బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్స్(డీజ) ద్వారా కూడా పూర్తి చేన్నెకోవచ్చు.నకిలీ మెస్సేజులు పట్ల జాగ్రత్తమీ బ్యాంక్ కేవైసీ అప్డేట్ చేసుకోండంటూ మీ మొబైల్‌కు వచ్చే నకిలీ మెస్సేజుల పట్ల జాగ్రత్తగా ఉండండి. స్పామ్ లింకులు క్లిక్ చేయడం వల్ల మీ అకౌంట్లోని డబ్బులు కోల్పోయే అవకాశముంది. దీంతో వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని బ్యాంక్ ఖాతాదారులకు ఆర్బీఐ హెచ్చరికలు జారీ చ్ఛసింది.కేవైసీ అప్డేట్ చేయకపోతే ఏమవుతు ంది..?ప్రతీ ఆర్థిక సంవత్సరంలో ఒక్కసారి అయినా కేవైసీ అప్డేట్ చేయాలి. ఒకవేళ పూర్తి చేయకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది. దీని వల్ల మీరు ఎలాంటి లావాదేవీలు నిర్వహించలేదు. డబ్బులు జమ చేయడం, విత్ డ్రా చేయడం లాంటివి చేయలేరు. దీని వల్ల మీరు అసౌకర్యానికి గురి కావాల్సి ఉంటుంది. దీంతో కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆర్బీఐ సూచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక శిబిరాలు కూడా నిర్వహిస్తోంది.

నాలుగో వన్డేకు టీమిండియాలో భారీ మార్పులు.. స్టార్ ప్లేయర్లు దూరం



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న టీమిండియా.. నాలుగో మ్యాచ్‌కు ముందు జట్టులో కీలక మార్పులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు పేసర్ అర్ష్‌దీప్ కాంబోజ్ కూడా ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. వారి స్థానాల్లో తిలక్ వర్మ, ఇషాన్ కిషన్, కుమార్ కుశాగ్రకు అవకాశం దక్కింది. నాలుగో వన్డేకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.నాలుగో వన్డేకు టీమిండియాలో భారీ మార్పులున్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో టీమిండియా కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. నాలుగో, ఐదో వన్డేల కోసం ప్రత్యేక జట్టును ప్రకటించింది. ఈ రెండు మ్యాచ్‌లకు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ కాంబోజ్ జట్టులో ఉండరు. వారి స్థానంలో తిలక్ వర్మ, కుమార్ కుశాగ్రకు అవకాశం దక్కింది. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్‌గా జట్టులో కొనసాగనున్నాడు. నాలుగో వన్డేలో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.గిల్, రాహుల్‌కు విశ్రాంతిన్యూజిలాండ్‌తో చివరి రెండు వన్డేలకు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేయలేదు. రాబోయే టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టులో మార్పులు చేసినట్లు బీసీసీఐ ప్రకటించిన జట్ల వివరాలు చెబుతున్నాయి. తొలి మూడు వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరించిన గిల్ స్థానంలో చివరి రెండు మ్యాచ్‌లకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. ఇషాన్ కిషన్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్ప గించారు. అంటే కెప్టెన్సీ మార్పు ఒక్క మ్యాచ్‌కే పరిమితం కాదు.. నాలుగో, ఐదో వన్డేల్లోనూ అయ్యరే జట్టును నడిపించనున్నాడు. తిలక్ వర్మకు మరో అవకాశంతిలక్ వర్మకు చివరి రెండు వన్డేల జట్టులో చోటు దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్రకు తొలిసారి వన్డే జట్టులో అవకాశం లభించింది. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్‌గా ఉండటంతో జట్టుకు రెండు యశ్ ఠాకూర్ కూడా జట్టులోకి వచ్చాడు. అర్ష్‌దీప్ కాంబోజ్ తొలి మూడు మ్యాచ్‌ల జట్టులో ఉండగా.. చివరి రెండు వన్డేల కోసం అతడికి చోటు దక్కలేదు. రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), మహమ్మద్ సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్. ఈ జట్టులో రోహిత్, కోహ్లీ వంటి సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లకు కూడా చోటు దక్కింది.

విదేశాల్లో చౌక.. భారత్‌లో ఎక్కువ..



బంగారం ధరలు తగ్గినా మనకు లాభం లేదే..
బంగారం ధరల గురించి తెలుసుకునేందుకు ప్రతీఒక్కరూ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. గోల్డ్ కొనుగోలు చేయకపోయినా సరే రోజువారీ ధరలు ఎలా ఉన్నాయనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు. భారతీయులకు బంగారం అంటే ఎంత ప్రతీ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచంలోనే భారత్‌లో బంగారం వినియోగం ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇప్పటికీ భారత్‌లో బంగారం ఖరీదైనదిగా ఉంది. ఈ ఏడాది జనవరిలో బంగారం ధర ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత పడిపోతూ వస్తోంది. ఇప్పటివరకు గరిష్ట స్థాయి నుంచి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో 21.4 శాతం తగ్గాయి. అయితే దేశీయ మార్కెట్లో మాత్రం 14.9 శాతం మాత్రమే తగ్గాయి. అంతర్జాతీయ ధరలతో పోలిస్తే భారత్‌లో తక్కువ స్థాయిలో బంగారం ధరలు తగ్గాయి. దీని వెనుక ప్రధానంగా రెండు కారణాలు వినిపిస్తున్నాయని చెప్పవచ్చు.డాలర్‌తో పోలిస్తే భారత రూపీ విలువ బలహీనంగా ఉంది. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి బంగారం దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.96 వరకు ఉంది. దీంతో బంగారంను దిగుమతి చేసుకోవడం వల్ల రూపాయల్లో ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఈ కారణం వల్ల దేశంలో బంగారం ధరల్లో తగ్గుదల అంతర్జాతీయ ధరలతో పోలిస్తే తక్కువగా ఉంటుంది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.
ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది. ఈ రెండు కారణాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారత్ మార్కెట్లో బంగారం ధరల్లో తేడాలు ఉన్నాయి. డాలర్ బలపడటం, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడంతో యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడులు పెరిగాయి. దీంతో పెట్టుబడిదారులు బాండ్లకు తమ పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు. పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటు న్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.
ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోం దని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుత మైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.
ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!
టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.
కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!
గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.
మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?
మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు
చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



దీపావళి వేడుకల్లో దిల్ రాజు ఫ్యామిలీ.. భార్య, కొడుకును చూశారా?

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఇంట్లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు కుని సామాన్య జనాల వరకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ పండగను గ్రాంగ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో కూడా దీపావళి వేడుకలు అట్టహాసంగా జరిగాయి.దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు కుని సామాన్య జనాల వరకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ పండగను గ్రాంగ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో కూడా దీపావళి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తన భార్య, కుమారుడితో కలిసి దీపావళి పండగను గ్రాండ్ గా జరుపుకొన్నాడు దిల్ రాజు. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.తన భార్య, కుమారుడితో కలిసి దీపావళి పండగను గ్రాండ్ గా జరుపుకొన్నాడు దిల్ రాజు. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. ఈ ఫొటోల్లో దిల్ రాజు ఫ్యామిలీ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో క్యూట్ గా కనిపించింది. భార్య తేజస్విని, కుమారుడు అన్వి రెడ్డి కూడా ఎంతో అందంగా కనిపించారు. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఈ ఫొటోల్లో దిల్ రాజు ఫ్యామిలీ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో క్యూట్ గా కనిపించింది. భార్య తేజస్విని, కుమారుడు అన్వి రెడ్డి కూడా ఎంతో అందంగా కనిపించారు. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా దిల్ రాజు ప్రస్తుతం నిర్మాతగానే కాకుండా తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే ఈ మధ్యన ఇతర భాషా సినిమాలను కూడా తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. తాజాగా దిల్ రాజు డిస్ట్రిబ్యూషన్ చేసిన రామాయణ బ్లాక్ బస్టర్ దిశగా దూసుకెళ్లిపోతోంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది . త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎల్లమ్మతో పాటు రౌడీ హీరో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్దన అనే సినిమాను నిర్మిస్తున్నారు దిల్ రాజు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకుడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎల్లమ్మతో పాటు రౌడీ హీరో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్దన అనే సినిమాను నిర్మిస్తున్నారు దిల్ రాజు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకుడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



ఇండస్ట్రీలో తోపు హీరోయిన్.. 19 ఏళ్లకే స్టార్ హీరోతో ప్రేమ, పెళ్లి..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును, విపరీతమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న హీరోయిన్ నజ్రియా నజిమ్. తన సహజ నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అప్పట్లో కుర్రకారును ఎంతగానో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త దూరంగా ఉంటున్నారు. అయితే తాజాగా తమిళ చిత్రసీమలోకి ఆమె సుదీర్ఘ విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా కోలీవుడ్‌లో ఆమె దాదాపు 12 సంవత్సరాల పాటు ఎందుకు గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిందనే దానిపై నజ్రియా తాజాగా స్పందించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.కోలీవుడ్‌లో నజ్రియా చివరిసారిగా నటించిన డైరెక్ట్ తమిళ సినిమా విడుదలై సుమారు పన్నండేళ్లు కావస్తోంది. అయితే సినిమాల్లో విరామంపై ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని కావాలని సినిమాలకు దూరంగా ఉండలేదని, కేవలం వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని తెలిపారు. నటనపై తనకు ఇప్పటికీ అమితమైన ప్రేమ ఉందని, అయితే తన మనసుకు నచ్చిన కథలు, బలమైన పాత్రలు కుదరకపోవడం కూడా మరో కారణమని ఆమె వెల్లడించారు. కోలీవుడ్‌లో నజ్రియా చివరిసారిగా నటించిన డైరెక్ట్ తమిళ సినిమా విడుదలై సుమారు పన్నండేళ్లు కావస్తోంది. అయితే సినిమాల్లో విరామంపై ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని కావాలని సినిమాలకు దూరంగా ఉండలేదని, కేవలం వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని తెలిపారు. నటనపై తనకు ఇప్పటికీ అమితమైన ప్రేమ ఉందని, అయితే తన మనసుకు నచ్చిన కథలు, బలమైన పాత్రలు కుదరకపోవడం కూడా మరో కారణమని ఆమె వెల్లడించారు.పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పులు, కుటుంబంతో గడపాల్సిన సమయం కారణంగా సినిమాల ఎంపికలో కాస్త సెలెక్టివ్‌గా మారినట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత నేరుగా సూర్య లాంటి స్టార్ హీరో చిత్రంతో తమిళంలో రీఎంట్రీ ఇవ్వడంపై నజ్రియా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సూర్య కాంబినేషన్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గతంలో ఆమె నటించిన 'రాజా రాణి' వంటి చిత్రాలు తమిళ ప్రేక్షకులను ఎంతగా అలరించాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పెళ్లి సమయం కారణంగా సినిమాల ఎంపికలో కాస్త సెలెక్టివ్‌గా మారినట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత నేరుగా సూర్య లాంటి స్టార్ హీరో చిత్రంతో తమిళంలో రీఎంట్రీ ఇవ్వడంపై నజ్రియా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సూర్య కాంబినేషన్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గతంలో ఆమె నటించిన 'రాజా రాణి' వంటి చిత్రాలు తమిళ ప్రేక్షకులను ఎంతగా అలరించాయో ప్రత్యేకంగాం లేదు. ఇప్పుడు సుదీర్ఘ విరామం తర్వాత కోలీవుడ్ రీఎంట్రీ ఇచ్చిన నజ్రియా సూపర్ హిట్ అందుకుంది.



ఆ హీరో చూపించే ప్రేమ, ఆప్యాయత వేరు.

ప్రస్తుతం తెలుగులో ఫుల్ ఫామ్ లో ఉన్న సంగీత దర్శకుల్లో తమన్ అగ్రస్థానంలో ఉంటారు. సీనియర్ హీరోల సినిమాలు మొదలుకుని యంగ్ హీరోల సినిమాలకు కూడా తమనే ఇప్పుడు సంగీతం అందిస్తున్నారు. గతేడాది ఓవరాల్ గా 10 సినిమాలకు సంగీతం సమకూర్చారు తమన్. ఇక ఈ ఏడాది ఇప్పటికే తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరించిన ఎనిమిది సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ మ్యూజిక్ సెన్సేషన్ చేతిలో మరో అరడజను సినిమాలున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి కాకా, బాలకృష్ణ దాదా వంటి స్టార్ హీరోల సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే సినిమాలు, సంగీతం పక్కన పెడితే.. తమన్ చాలా చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయాడు. అయితే ఇప్పుడు ఆ ఆ లోటును బాలకృష్ణ గారు భర్తీ చేస్తున్నారని ఒక సందర్భంలో బాగా ఎమోషనల్ అయ్యాడు తమన్. 'బాలయ్య చూపించే ప్రేమ, ఆప్యాయత వేరు. ఆయన నాకు ఒక తండ్రిలాగా అండగా నిలుస్తారు. ఎప్పుడూ ధైర్యం చెబుతుంటారు. కలిసినప్పుడల్లా ఆశీర్వదిస్తుంటారు. బాలయ్యతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయన చూపించే ఆదరణ ఒక తండ్రి స్థానాన్ని గుర్తుచేస్తుంది. ఆయనను ఎదురుగా చూస్తేనే నాకు తెలియని ఎనర్జీ వస్తుంది. ఆ ఉత్సాహంతోనే ఆయన సినిమాలకు గొప్ప సంగీతం ఇవ్వాలనే కసితో పని చేస్తాను' అని బాలయ్య చెప్పుకొచ్చారు.కాగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సంబంధించి బాలయ్య-తమన్ లది సూపర్ హిట్ కాంబినేషన్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా మ్యూజిక్, బీజీఎమ్ ల పరంగా ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు వీరి కాంబినేషన్ లో మరో సినిమా రాబోతుంది అదే దాదా. గోపిచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ కు తమనే సంగీతం అందిస్తున్నాడు. ఇటీవలే ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ ను కూడా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ సినిమాలోని మొదటి పాటకు 'దాదా ధమాకా' అనే మాస్ ను నవంబర్ 13న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయ్యింది. డిసెంబర్ లోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



పెళ్లిపీటలెక్కనున్న 'ఇరుముడి' హీరోయిన్..

ఈ ఏడాది తెలుగులో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాల్లో 'ఇరుముడి' ఒకటి. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించాడు. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమాలో రవితేజకు భార్యగా, ఓ పాపకు తల్లిగా అద్భుతంగా నటించింది కోలీవుడ్ బ్యూటీ ప్రియా భవానీ శంకర్. కాగా ఎన్నో ఏళ్లుగా సినిమాలు చేస్తోందీ అందాల తార. తమిళంతో పాటు తెలుగులోనూ హీరోయిన్ గా చేస్తోంది. అయితే ఇరుముడి హిట్ తో ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం ప్రొఫెషనల్ లైఫ్ పరంగా ఫుల్ హ్యాపీ మూడ్ లో ఉన్న ప్రియా భవానీ శంకర్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక శుభవార్త చెప్పింది. త్వరలోనే ఈ ముద్దుగుమ్మ పెళ్లిపీటలెక్కనుంది. తన ప్రియుడు రాజ్ వెల్ రాజ్ తో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనుందని కోలీవుడ్ లో టాక్. ఇప్పటికే వీరి పెళ్లి పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా ప్రియా తన ఇన్ స్టా స్టోరీలో ప్రీ వెడ్డింగ్ ఫొటోస్ షేర్ చేయడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ ఫొటోల్లో సంప్రదాయ దుస్తులతో పాటు మెడలో మల్లెపూల దండలతో కనిపించారు ప్రియా భవానీ శంకర్- రాజ్. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. పెద్దల ఆశీర్వాదంతో పెళ్లిపీటలెక్కనున్నట్లు సమాచారం.



ఒక వ్యక్తి కష్టంలో ఉంటే.. రేణు దేశాయ్ పోస్ట్ వైరల్..

టాలీవుడ్ హీరోయిన్ రేణు దేశాయ్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పక్కర్లేదు. నిత్యం ఏదోక విషయంపై తన అభిప్రాయాలను పంచుకుంటారు. అలాగే అకీరా నందన్, ఆద్యకు సంబంధించిన ఫోటోస్ షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. సమాజంలో కష్టాలు ఎదుర్కోనే మనుషులు.. వారి పట్ల చూపాల్సిన మానవత్వం గురించి వెల్లడించింది.టాలీవుడ్ నటి రేణు దేశాయ్ గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు కథానాయికగా అలరించిన ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి కీలకపాత్రలు పోషిస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. తాజాగా ఆమె తన ఇన్ స్టా వేదికగా చేసిన తాజా పోస్ట్ నెట్టింట చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మనుషులు ఎదుర్కొనే కష్టాలు, తోటివారి పట్ల మానవత్వం చూపాల్సిన అవసరం గురించి ఆమె అనేక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా కష్టకాలంలో ఉన్న వ్యక్తులను టార్గెట్ చేసి విమర్శించడం, వారిని మరింత మానసిక క్షోభకు గురిచేయడం, కింద పడిపోయిన వాళ్లను తొక్కడఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ ం చాలా అమానుషమని అన్నారు. వాళ్లు ఏ స్థాయిలో ఉన్నా వాళ్లు కూడా ఒక మనిషే అని గుర్తించాలని.. మన ఇళ్లు బాగాలేనప్పుడు ఇతరుల ఇళ్లపై రాళ్లు వేయొద్దని రాసుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ సంస్కృతి, విమర్శలపై పరోక్షంగా స్పందిస్తూ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. "ఇప్పటికే కాస్త పడిపోయిన వాళ్లని తొక్కడం అమానుషం!. వాళ్ళు ఈ స్థాయి లో ఉన్నా, వాళ్ళు కూడా ఒక మనిషి. ఒకరి సంతాసం, ఒక పేరెంట్ ఓ, లేదా ఎవరైనా తోబుట్టువు అని మార్చిపోకూడదు. మనమే అసంపూర్ణమైన అద్దాల ఇళ్లలో నివసిస్తున్నప్పుడు దయచేసి ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వకండి. మనమందరం మానవులం, తాదాత్యం, దయ మానవులుగా పిలవబడే మొదటి ప్రాథమిక అవసరాలు! (నేను ఈ మాటలు రాశాను కాబట్టి మీ తెలివితక్కువ ఊహాగానాలు ప్రారంభించవద్దు ఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ పేటీయం నుంచి డబ్బులు అందుకోలేదు. ఇది కేవలం నా మనసులోని మాటలు మాత్రమే" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.ఇక సినిమాల విషయానికి వస్తే, వెండితెరకు కొంతకాలం దూరంగా ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో కీలకపాత్రలు ఎంచుకుంటున్నారు. రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్నారు.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224